# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్  సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ)  పేజీలు : 12  మంగళవారం 03 సెప్టెంబర్ 2024  Digital Edition


## వరదల ప్రభావిత ప్రాంతాల లో ముఖ్యమంత్రి పర్యటన

**ప్రజా గొంతుక డెస్క్**



భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం మార్గమధ్యలో సూర్యాపేటలో ఆగి, ఆ జిల్లాలో జరిగిన నష్టంపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూర్యాపేట కలెక్టరేట్ లో మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పరిస్థితిని సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం



జిల్లాలోని నాయకన్ గూడెం దగ్గర దెబ్బ తిన్న రోడ్డు అక్కడి నుంచి పాలేరు – పాలేరు రిజర్వాయర్ లెఫ్ట్ కెనాల్ ను, అక్కడ దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఖమ్మం పట్టణంలో మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలైన రాజీవ్ గృహకల్ప కాలనీ, ఎఫ్సీఐ రోడ్డు, బొక్కలగడ్డ కాలనీ, పెద్ద తండా తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారినుద్దేశించి ప్రసంగించి భరోసానిచ్చారు.

## వరద బాధితులకు హెలికాప్టర్ల ద్వారా ఆహారం

### బ్రెడ్, బిస్కెట్ ప్యాకెట్లు, ఫ్రూట్ జ్యూస్... విజయవాడలో వరద బాధితులకు హెలికాప్టర్ల ద్వారా ఆహారం

**ప్రజా గొంతుక డెస్క్**




విజయవాడలో 2.76 లక్షల మంది వరద బాధితులుహెలికాప్టర్లను రంగంలోకి దించిన ఏపీ ప్రభుత్వంబుడమేరు ముంపునకు గురైన ప్రాంతాల్లో రెండు హెలికాప్టర్లతో ఆహారం అందజేతవిజయవాడలో వరద బాధితులకు ఆపన్న హస్తం అందించేందుకు ఏపీ ప్రభుత్వం హెలికాప్టర్లను కూడా రంగంలోకి దించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వరద బాధితులకు నేడు హెలికాప్టర్ల ద్వారా ఆహారం అందించారు. బుడమేరు ముంపునకు గురైన ప్రాంతాల్లో రెండు హెలికాప్టర్ల సాయంతో ఆహార ప్యాకెట్లను, మంచినీటి బాటిళ్లను జారవిడిచారు. ఇప్పటివరకు 3 టన్నులకు పైగా ఆహారం, నీరు అందజేశారు. వరద బాధితులకు బ్రెడ్, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు అందిస్తున్నారు. వాటితోపాటే ఫ్రూట్ జ్యూస్ (టెట్రా ప్యాక్ లు), ఇతర ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్నారు. మరో మూడు హెలికాప్టర్లు వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ఏపీ మంత్రి నారా లోకేశ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి స్వయంగా మానిటరింగ్ చేస్తున్నారు.కాగా, విజయవాడ వరద బాధితులకు ఆహారం అందించేందుకు దివీస్, అక్షయపాత్ర ముందుకువచ్చాయి. దివీస్ సంస్థ రోజుకు 1.70 లక్షల మందికి ఆహారం అందిస్తోంది. ఆహార పంపిణీ కోసం రూ.2.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని దివీస్ ఎండీ మురళీకృష్ణ తెలిపారు. ఐదు రోజుల పాటు ఆహారం అందిస్తామని వెల్లడించారు.

## వైఎస్సార్ ఘాట్ సాక్షిగా

### జగన్, షర్మిల - ఎమోషనల్...!!






**ప్రజా గొంతుక డెస్క్**

వైఎస్సార్ వర్ధంతి వేళ మాజీ సీఎం జగన్ నివాళి అర్పించారు. రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా జగన్ తన కుటుంబ సభ్యులతో కలసి నివాళులర్పించారు. ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తల్లి విజయమ్మతో కలిసి నివాళి అర్పించిన జగన్ భావోద్వేగానికి లోనయ్యారు. తన తండ్రిని గుర్తు చేసుకుంటూ తన ఎక్స్ ఖాతాలో 'డాడ్.. మిస్ యూ' అనే ఓ సందేశం ఉంచారు.తమ తండ్రి వైఎస్సార్ కు నివాళి అర్పించేందుకు ముందుగానే జగన్, షర్మిల పులివెందుల చేరుకున్నారు. జగన్ మూడో రోజులుగా పులివెందులలోనే ఉన్నారు. ఈ రోజు ఉదయం జగన్ ముందుగా వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. ఆ తరువాత విజయవాడకు బయల్దేరారు. షర్మిల సైతం తన తండ్రికి నివాళి అర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇద్దరూ వేర్వేరుగానే నివాళి అర్పించారు. వైఎస్సార్ కు కాంగ్రెస్, వైసీపీ నేతలు నివాళి అర్పించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.వైఎస్ రాష్ట్ర అభివృద్ధి మరిచిపోలేనిదని షర్మిల పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలు ఒక్కటి అమలు కావడం లేదన్నారు. వైఎస్సార్ లాంటి పాలకులు మళ్లీ లేరని వ్యాఖ్యానించారు. రాష్ట్రం విడిపోయి పదేళు అయినా ప్రత్యేక హోదా రాలేదన్నారు. కడప స్టీల్ వైఎస్సార్ కలగా చెప్పుకొచ్చారు. అభివృద్ధిని బాబు,జగన్ నీరు గార్చారన్నారు. జగన్ కడప బిడ్డ అయ్యి ఉండి ఇక్కడ అభివృద్ధి లేదని విమర్శించారు. బీజేపీ ని వైఎస్సార్ వ్యతిరేకించారన్నారు. జగన్ మాత్రం బీజేపీ తో దోస్తీ కట్టారని షర్మిల విమర్శించారు.

## జేసీబీలో చంద్రబాబు పర్యటన

**ప్రజా గొంతుక డెస్క్**



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఏపీలో దంచికొట్టిన అతి భారీ వర్షాల తీవ్రత ఇప్పట్లో తగ్గేలా కనిపించట్లేదు. మరింత పెరుగుతోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల కృష్ణానది ఉగ్రరూపాన్ని ధరించింది. వరద నీటితో పోటెత్తుతోంది. దీని ప్రభావం ప్రకాశం బ్యారేజీ తీవ్రంగా పడింది.బుడమేరుకు వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. విజయవాడ, అమరావతి ప్రాంతాలు ఇంకా నీటిలోనే నానుతున్నాయి. అటు కృష్ణానదికి వరద ఉధృతి కొనసాగుతుంది. ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాల వల్ల వరద తాకిడికి గురైంది కృష్ణమ్మ. దాని తీవ్రత ఇంకా తగ్గట్లేదు. శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్ల గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు వదులుతున్నారు అధికారులు.భారీ వర్షాల వల్ల విజయవాడ దాదాపుగా నీట మునిగింది. అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రకాశం బ్యారేజీ తీరం, దిగువ లోతట్టు ప్రాంతాలను వరద నీరు చుట్టుముట్టింది. వరదనీరు ప్రవహించడం వల్ల ఉండవల్లిలోని మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమాన్ని సైతం అధికారులు ఖాళీ చేయించారు.తాజాగా చంద్రబాబు యనమలకుదురు, పడమట ప్రాంతాల్లో పర్యటించారు. రామలింగేశ్వర్ నగర్, జక్కంపూడి, భవానీపురంలో ముంపు బాధితులను పరామర్శించారు. ఆ సమయంలో చంద్రబాబు జేసీబీలో పర్యటించడం ఆకర్షించింది. ఆ సమయంలో మంత్రి కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు ఆయన వెంట జేసీబీలో కనిపించారు.



## వరదల కారణంగా ఆగిన 481 రైళ్లు

**ప్రజా గొంతుక డెస్క్**



తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు, వరదల కారణంగా 481 రైళ్లు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. మరో 152 రైళ్లు దారి మళ్లించామని, 13 రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు పేర్కొంది. కాజీపేట- డోర్నకల్, డోర్నకల్- విజయవాడ, విజయవాడ-గుంటూరు, గుంటూరు-విజయవాడ, విజయవాడ-డోర్నకల్, డోర్నకల్- కాజీపేట, సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్నగర్, సికింద్రాబాద్- షాలిమర్ తదితర రైళ్లను రద్దు చేసినట్లు తెలిపింది. కేసముద్రం, ఇంటికన్నె, తాళ్లపూసలపల్లి మార్గంలో ధ్వంసమైన రైల్వేట్రాక్కు శరవేగంగా మరమ్మతులు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వేట్రాక్ మరమ్మతు పనులకు వరద ప్రవాహం ఆటకంగా మారిందని, అయినా దాదాపు 500 మంది రైల్వే సిబ్బంది, కార్మికులు పనుల్లో నిమగ్నమయ్యారని చెప్పారు. మరమ్మతు పనుల్ని ద.మ. రైల్వే జీఎం అరుణ్కుమార్ పర్యవేక్షించారు. మంగళవారం ఉదయం వరకు రైళ్లు నడిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు జీఎం తెలిపారు.

# మాదారం కాంట్రాక్టు సూపర్వైజర్ పై చర్యలు తీసుకోవాలి

## సింగరేణి సివిల్ సూపర్వైజర్ కు వినతి పత్రం ఇచ్చిన మాజీ పంచాయతీ ఫ్లోర్ లీడర్ కుషనపల్లి లక్ష్మణ్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా తాండూరు మండలం మాదారం టౌన్షిప్ కాంట్రాక్ట్ పారిశుధ్రత సూపర్వైజర్ కోడెం సంతోష్ పై చర్యలు తీసుకోవాలని మాదారం గ్రామపంచాయతీ మాజీ ఫ్లోర్ లీడర్ కుషనాపల్లి లక్ష్మణ్ గోలేటి ఏరియా సివిల్ సూపర్వైజర్ కు వినతి పత్రం ఇచ్చినారు ప్రభుత్వం స్వచ్ఛదానం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మాదారంలో కూడా స్వచ్ఛతలో పాలుపంచుకునే అవసరం సింగరేణి కూడా ఎంతో ఉంది. కానీ మన మాదారంలో సింగరేణి సంస్థ వారు నిర్వహించే రోజువారి చెత్త తొలగింపు కార్యక్రమాలలో పక్షపాత ధోరణి కనబడుతున్నది. మాదారంలో సింగరేణి క్వార్టర్లలో చాలామంది కార్మికులతో పాటు కార్మికేతరులు కూడా ఉంటున్నారు. ఈ విషయాన్ని ఆసరాగా తీసుకుని కాంట్రాక్ట్ సూపర్ వైజర్ గా పని చేసే కోడెం సంతోష్ అనే వ్యక్తి తన వ్యక్తిగత కక్ష్యలను మనసులో ఉంచుకొని తన అనుకూలంగా ఉన్న వ్యక్తుల ఇంటి చుట్టూ పరిసరాలను మాత్రమే శుభ్రం చేస్తూ, మిగతా వారి పరిసరాలను శుభ్రం చేయించడం లేదు . ఇలా ఉన్నవారిలో కొందరు కార్మికులు ఉంటే మరికొందరు కార్మికేతరులు ఉన్నారు. ఈ విషయమై సంబంధిత కాంట్రాక్ట్ సూపర్వైజర్ ను అడిగితే.. గత ఎలక్షన్లలో నాకు ఓటు వేయలేదు, మీరు ఎవరికి ఓటు వేసి గెలిపించారో ఆయనకు వెళ్లి చెప్పండి చేపిస్తాడు అని దురుసుగా సమాధానం చెబుతున్నాడు. మాదారంలో నివసించే చాలామంది సాయంత్రం సమయంలో ముఖ్యంగా ఆడవారు వాకింగ్ చేస్తూ మాదారం చుట్టూ ఉన్న రోడ్డుపై నడుస్తూ ఉంటారు. ఆ రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం వల్ల వాటి నుండి పాములు రోడ్లపైకి వస్తున్నాయి. అలాగే మాదారంలో కార్మికుల తో పాటు నివసించే కార్మికేతరుల ఇళ్ల చుట్టు కూడా ఏపుగా పెరిగిన చెట్లను తొలగించడం లేదు దీంతో వారు రాత్రి సమయంలో పాముల భయంతో బాధపడుతున్నారు.అలాగే పోచమ్మ దేవాలయం చుట్టూ వున్న పిచ్చి మొక్కలను కూడా తొలగించకోవడం వల్ల గుడికి వచ్చే భక్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గత ఎలక్షన్లలో బి ఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయిన విషయాన్ని మనసులో ఉంచుకొని మాదారంలో నివసిస్తున్న సాధారణ ప్రజలను ఇబ్బంది గురి చేస్తున్నా కాంట్రాక్టు సూపర్వైజర్ పై చర్యలు తీసుకోని మాదారం పరిశుభ్రతకు కృషి చేయాలని లక్ష్మణ్ వివరించినారు

# వై.ఎస్.ఆర్ వర్ధంతి సందర్భంగా ఘననివాళ్లు



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం స్వర్గీయ డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళిలు అర్పించించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఆరోగ్య శ్రీ , ఫీజు రీఎంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచిన మహానేత అని కొనియాడారు. రాజకీయాల్లో ఆయన లేని లోటు తీరనిది అని అన్నారు.వారి ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,18 వార్డ్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి,సీహెచ్ జీతయ్య ముదిరాజ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, నవీన్, రాజి రెడ్డి, విక్రమ్, గణేష్, గఫ్ఫార్, అజయ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లెపాక బుచ్చిబాబు దశదినకర్మకు హాజరైన ఉద్యమకారులు

యాదాద్రి సెప్టెంబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ సతీమణి తండ్రి బొల్లెపాక బుచ్చిబాబు ఇటీవల అకారణ మరణం పట్ల. సానుభూతి వ్యక్తం చేస్తూ బొల్లెపాక బుచ్చిబాబు.దశదిన.కర్మకు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి.రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి.. వంటల మల్లమ్మ. గంధ మల్ల. మల్లమ్మ. జోగు అంజయ్య మల్లం వెంకన్న మంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు



# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి, చౌటుప్పల్ మున్సిపాలిటీ 3 వ వార్డు లింగోజిగూడెంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం బాధితులు దాచేపల్లి వెంకటరమణ %ం/శీ% దాచేపల్లి వీరయ్య కు సీఎం సహాయ నిధి మంజూరైన 28000/వేల రూపాయలు చెక్కును వారికి అందజేయడం జరిగిందిలి ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బండమీది మల్లేష్, వార్డు అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్ మున్సిపల్ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి మున్సిపల్ జనరల్ సెక్రెటరీ బండమీది వెంకటేష్ బండమీది ఎల్లయ్య మధోరి సురేష్ బాతరాజు యాదయ్య ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎర్రగోని నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ ఏఈ దోమ పెద్ద చెరువు తూము పరిశీలన..

ప్రజా గొంతుక కథనానికి వివిధ శాఖల డిపార్ట్మెంట్ల, ఉన్నతాధికారులు చెరువు తూము పరిశీలన...

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ పెద్ద చెరువు తూము రంధ్రం పడినందున గ్రామ రైతులు వర్షాకాలం పంటలు చెరువు ఆయకట్టు కింద వేసుకున్న పంటలను తూము నుండి లీక్ అవుతున్న సందర్భాన్ని రైతులు చూసి వేసుకున్న పంటలు గట్లు తెగి పంటలు నాశనం అవుతున్నాయని. ఆదివారం సాయంత్రం వేళలో తూముని పరిశీలించి రైతులు. వృధాగా పోతున్న నీటిని అరికట్టాలని సందేశంతో కొంతమంది. రైతులు ఉన్నత అధికారులకు వివిధ వార్తాపత్రికల ద్వారా వారికి చేరవేయడం జరిగింది. అది తెలుసుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్. ప్రతీక్ జైన్. వివిధ శాఖల వారికి లీకేజ్ లు అవుతున్న తూములను పరిశీలించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్లకు మరియు ఇతర డిపార్ట్మెంట్ వాళ్లకు తెలియజేయడంతో. రైతుల యొక్క పంట పొలాలు ఇలాంటి నష్టం జరగకుండా లీక్ అవుతున్న నీటిని ఆపాలని తెలియజేశారు.. వెంటనే సోమవారం ఉదయం కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ, మరియు ఇరిగేషన్ సిబ్బంది. మరియు రెవెన్యూ ఆఫీసర్స్. ఎమ్మార్వో పురుషోత్తం, ఆర్ ఐ సుదర్శన్, ఎంపీడీవో మహేష్ బాబు, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, రైతు సమన్వయ సభ్యులు బోయిని లక్ష్మయ్య, కోస్గి రాములు, బోయిని అనంతయ్య, తెలుగు అనంతయ్య, గుడిసె ఆంజనేయులు, గుడిసె నరసింహులు, శ్రీ జంగం సత్తయ్య, ఎం నర్సింహులు రైతులు వివిధ శాఖలవారికి పరిశీలించి చూపించారు....



# స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ప్రజలకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు:

ప్రజా గొంతుక కామారెడ్డి ప్రతినిధి /ఎల్లారెడ్డి. సెప్టెంబర్. 02.24.



ఎల్లారెడ్డి నియోజకవర్గం: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత 2 రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్. ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాలలో గుడిసెల్లో నివసిస్తున్న ప్రజలను గుర్తించి వారికి గ్రామ పంచాయితీ భవనాలు మరియు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులకు కార్యకర్తలు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా అని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి గ్రామాలలో పంచాయితీ సెక్రటరీ గుడిసెలో మరియు శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి తాత్కాలిక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితినీ అధికారుల నుండి ఎమ్మెల్యే మదన్ మోహన్ అడిగి తెలుసుకున్నారు

# రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి కి ప్రథమ చికిత్స కోసం ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న గ్రామస్తులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం (హాలియా మున్సిపాలిటీ )



ప్రజా గొంతుక న్యూస్ హాలియా : నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,కొంపల్లి గ్రామ నివాసి అయిన, బొడ్డుపల్లి సుకుమార్.బైక్ పై రోడ్డు మీద వెళ్తుండగా 25 ఆగస్టు 2024 తేదీన ప్రమాదానికి గురై హాస్పిటల్ పాలయ్యారు. తాను హాస్పిటల్ మెడిసిన్ ఖర్చుల విషయమై ఆర్థికంగా ఇబ్బంది. పడుతున్నాడని తెలుసుకున్న గ్రామస్తులు, ఆర్థిక సహాయం అందజేయాలని భావించి గ్రామస్తు లంతా కలిసి 20000 వేయిల రూపాయలు. జమచేసి ఆర్థిక సహాయంగా, ప్రమాదానికి గురైన బొడ్డుపల్లి సుకుమార్ కుటుంబానికి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం127 డివిజన్ రంగ రెడ్డి నగర్ లోని ఇందిరానగర్ కి చెందిన నాగరాజు గత కొన్నిరోజులుగా తలకు గాయం అయి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ.2,50,000/- (రెండు యాభై వేల రూపాయలు) ఎల్ఓసీ పత్రాలను నాగరాజు కుటుంబ సభ్యులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో 127 డివిజన్ అధ్యక్షులు శివ కుమార్, 130 డివిజన్ ఎస్ శ్రీధర్ రెడ్డి, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, కరణ్, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, సోమయ్య, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థనలు నిర్వహించిన మహమ్మద్ అబ్దుల్ రావుఫ్

భువనగిరి సెప్టెంబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి

మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన జిట్ట బాలకృష్ణారెడ్డి అభిమాని మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ జిల్లాలోని తొర్రూరు దగ్గరలో ఉన్న అన్నారం షరీఫ్ దర్గాలో 20 మంది జిట్టా అభిమానులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రార్థనలు నిర్వహించి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలకృష్ణారెడ్డి అమ్మ కీ.శే జిట్టా రాధమ్మ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు కానీ ఈరోజు ఆయన సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందడం చాలా బాధాకరమని బాలకృష్ణారెడ్డి అభిమానులుగా ఎంతో భావోద్వేగానికి లోనవుతున్నామని అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థన (ఫాతేహా)చేశామని తెలిపారు. అనంతరం భక్తులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిట్ట అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా అధికారులు పనిచేయాలి

ఎమ్మెల్యే కేపీ వివేకానంద..
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ లోని జంట సర్కిళ్లు కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహా, మల్లారెడ్డి లతో వివిధ విభాగాల అధికారులతో కలిపి గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలోని కాలనీలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షపు నీటి ప్రభావాన్ని తగ్గించాలన్నారు. అదేవిధంగా ప్రజలు సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియాల బారిన పడకుండా దోమల నివారణకై కాలనీలలో స్ప్రే చేయించాలి, అదేవిధంగా నీరు నిల్వ ఉండకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఇంజనీరింగ్ డిఈ రూపాదేవి, ఏఈ లక్ష్మీ గణేష్, కిష్టప్ప, మల్లారెడ్డి, రవీందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరద నీరు తగ్గే వరకు భవానీపేట పోతారం గ్రామాల రోడ్డు మూసివేయండి.

జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు.
ప్రజాగొంతుక ప్రతినిధి కామారెడ్డి 2 సెప్టెంబర్ 2024.



వరద తగ్గేవరకు భవానిపేట్ – పోతారం గ్రామాల మధ్య కాజ్ వే ము మూసివేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ పాల్వంచ మండలంలోని భవానిపేట్ – పోతారం గ్రామాల మధ్య కాజ్వే నుండి ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధిక వర్షాల వలన కాజ్వే పై నుండి ప్రమాదకరంగా నీరు పారుతోందని ఎలాంటి ప్రాణనష్టం కలగకుండా నీటి ప్రవాహం తగ్గేవరకు ముందస్తుగా కాజ్ వేకు ఇరువైపులా బారికేడింగ్ చేసి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తాసిల్దార్ జయంత్ రెడ్డిని ఆదేశించారు. అంతకుముందు జక్కుల చెరువు అలుగును పరిశీలించి చెరువు నుండి వచ్చే వాటర్ వలన కింది గ్రామానికి ఏమైనా సమస్య తలెత్తుతుందా అని అడిగి ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట కామారెడ్డి ఆర్డీవో రంగనాథరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో గోపి బాబు, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.

# డూప్లికేట్ ఓట్ల పై ఎలక్షన్ కమిషన్ కి లేఖ

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



తెలంగాణ ఎలక్షన్ కమీషన్ కి మా వార్డు లోని డూప్లికేట్, ఫేక్ ఓట్ల గురించి అప్లికేషన్ ఇవ్వడం జరిగింది అదే విధంగా ఒక కాఫీ తహసీల్దార్ జమ్మికుంట ,రెవెన్యూ డివిజనల్ అధికారి , కలెక్టర్ కరీంనగర్ కి అందజేయడం జరిగింది. జమ్మికుంట మున్సిపాలిటీ లోనీ ఓటర్ జాబితాలో 178,181 బూత్(28 వ వార్డ్)లలో స్థానికంగా నివాసం లేని వారికి (5 నుండి 10 సంవత్సరముల క్రితం కిరాయి ఉండి వెళ్ళిన వారికి) మరియు జమ్మికుంట చుట్టుపక్కల గ్రామాల ( బేతిగల్,వల్బాపుర్ ,మిర్జంపేట,కొండపాక,మడిపల్లి, హిమ్మత్ నగర్ మొదలైన గ్రామాల)వ్యక్తులకు కూడా ఓటర్ జాబితాలో ఓట్లు ఉన్నాయి వీరందరూ వీరి గ్రామాలలో జరిగే ఎన్నికలతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీ జరిగే ఎన్నికలలో కూడా ఓటు హక్కు ను వినియోగిస్తూ 2 చోట్ల ఓట్లు వేస్తూ రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధం, ఓటు హక్కును దుర్వినియోగం చేస్తున్నారు. 178,181 బూత్ లలో ఓటర్ జాబితా ను పరిశీలిస్తే ఒకే ఇంటి పైన అధిక ఓట్లు (10 కంటే ఎక్కువ) నమోదు చేసి ఉన్నారు.ఇట్టి విషయం ను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నో సార్లు వారి దృష్టి తీసుకు రావడం జరిగింది

తేది.06.02.2020 రోజున. ఆర్ టీ ఏ ద్వారా ఎల్ ఆర్ నెంబర్ బి/2058/2018 ద్వారా ఓట్లను షిఫ్ట్ చేస్తాము అని తెలిపినారు కానీ షిఫ్ట్ చేయలేదు,తొలగించలేదు మరల ఇప్పుడు కూడా యధావిధి గా ఓటర్ జాబితాలో ఉన్నాయి.ప్రస్తుతం కూడా బి ఎల్ ఓ లు కొత్త ఓటు నమోదు ప్రక్రియలో భాగంగా ఓటు నమోదు చేసుకున్నవారికి ఇంటి ఇంటికి వెళ్ళి విచారణ చేయకుండానే ఓటు హక్కును కల్పిస్తున్నారు.కావున దయచేసి నేను తమరి దృష్టి కి తీసుకు వచ్చిన విషయాలపై సమగ్ర విచారణ జరిపి, స్థానికంగా నివాసం లేని వారి ఓట్లు తొలగించగలరని తెలియజేయడం జరిగింది.

# ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి



ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వైఎస్ఆర్ ను ఆదర్శంగా తీసుకోవాలి
కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిందం రవి
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 02/09

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యలో ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగినది.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పిచారు. ఈ సంధర్భంగా మండల ప్రధాన కార్యదర్శి చిందం రవి మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల వల్ల నిరుపేదలకు ఎంతో మంచి జరిగిందని కొనియాడారు ప్రస్తుతం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వైఎస్సార్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు చింతల రవిపాల్, మారపెల్లి కట్టయ్య, రాజేందర్ ,వరదరాజు, మార్కండేయ, ప్రపంచరెడ్డి, వీరన్న, భిక్షపతి, శంకర్, శ్రీను, కోల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్- కట్టెబోయిన అనిల్ కుమార్



(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి// షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం నాయనవానికుంట గ్రామానికి చెందిన నాగార్జునసాగర్ నియోజకవర్గ యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నడ్డి బాలరాజు యాదవ్ సోదరుడు నడ్డి రామ సైదులు యాదవ్ – వెంకటమ్మ కుమార్తె చి“ల”సౌ॥ నవనీత – చి“నవీన్ యాదవ్ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నడ్డి బాలరాజు యాదవ్, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు

# వరద ఉధృతి కి గురైన రోడ్లును పరీశీలించిన రాయల

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం జిల్లా

ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగరంలోని వరద ముప్పుకు గురైన ప్రాంతంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పర్యటించి, కోతకు గురైన రోడ్లును పరీశీలించారు..ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హారినాధ్ బాబు ఉన్నారు



## ఉదన్ రావు పల్లి ప్రైమరీ స్కూల్ ని సందర్శించిన

# ఎంపీడీవో మహేష్ బాబు..

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ అనుబంధ గ్రామం ఉదన్ రావు పల్లి. గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న ప్రైమరీ స్కూల్ ని చూసి స్లాబ్ పెక్కులు ఊడిపోవడంతో గత రెండు మూడు రోజుల నుండి వర్షం కురుస్తున్న సందర్భంలో లీకేజ్ అవుతున్న స్లాబ్ నుండి వాటర్ రావడం చూశారు అదేవిధంగా గ్రౌండ్లో ఉన్న మురికి నీటిని తీసివేయాలన్నారు. పిల్లలు ఆడుకునే విధంగాఉంచాలన్నారు. అదేవిధంగా చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిని ఉంచరాదు అన్నారు.. మరియు గ్రామంలో ఉన్న స్తంభాలకు వీధి ద్వీపాలు వెంటనే వేయాలని పంచాయతి సెక్రటరీ చంద్రశేఖర్ కు తెలియజేశారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు. గ్రామంలో త్రాగునీరు రావడంలేదని కరెంట్ ప్రాబ్లం వల్ల లైన్మెన్ కు తెలియజేసి ఈ సమస్య పరిశీలించి వెంటనే వచ్చే విధంగా చూడాలన్నారు...

## జమ్మికుంట నుండి కరీంనగర్

# రాకపోకలు బంద్

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



శనివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కరీంనగర్ నుంచి జమ్మికుంట కు వెళ్తున్న ప్రధాన రహదారి గుండా రాకపోకలు నిలిచిపోయాయి. వివరాల్లోకి వెళితే వీణవంక మండలంలోని మామిడాల పల్లి గ్రామ శివారులోని కల్వర్టు ను నూతనంగా నిర్మిస్తున్నందున ప్రక్కన తాత్కాలిక రొడ్డును వేశారు. భారీ వర్షాలకు తాత్కాలిక రోడ్డు సోమవారం ఉదయం తెగిపోయింది. దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో గ్రామస్తులు మరియు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



తెలంగాణ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలో నల్ల బ్యాడ్జిల నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు మారేపల్లి. సంజీవరావు హాజరయ్యారు. సీనియర్ నాయకులు తలగంప.రాములు , సబ్ ఇంజనీర్ శనిగరపు.సౌమ్య, రౌతు.మోహన్,లింగాల.కనకయ్య, దొడ్డే.భాస్కర్,కోడం.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

హెచ్ఐవి ని దూరం పెడదాం.జోనల్ అధికారి రంజిత్
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 02/09

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ఎన్ ఎ సి ఓ, టీజీఎస్ఎసిఎస్ ఆదేశాల మేరకు సోమవారం హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు జోనల్ అధికారి రంజిత్ మాట్లాడుతూ సంభోగాల వల్ల ముఖ్యంగా ఒకరి కంటే ఎక్కువ మందితో సంభోగం లో పాల్గొనడం వలన,రక్త మార్పిడి జరిగి తల్లి నుండి బిడ్డకు కలుషిత సిరంజీలా వల్ల ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుంది. తగు జాగ్రత్తలు పాటించకపోతే హెచ్ఐవి ఎవరికైనా సోకవచ్చు. మండల కేంద్రంలో ఇంటింటికీ తిరిగి హెచ్ఐవి గురించి విస్తృత అవగాహన కల్పించడం జరిగింది ఎయిడ్స్ పై అవగాహన కోసం1097 సంప్రదించగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్ పి ముస్తాక్,జోనల్ సూపర్వైజర్ రంజిత్. క్లస్టర్ వర్కర్ స్వప్న ప్రజలు పాల్గొన్నారు



# దివంగత ముఖ్యమంత్రి వైయస్

# రాజశేఖర్ రెడ్డి ఘన నివాళి

వైయస్సార్ అందించిన సేవలు చిరస్మరణీయం
వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు
వృద్ధులకు నిరాశ్రయులకు పండ్ల పంపిణీ చేసిన యువజన కాంగ్రెస్ నేతలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వృద్ధులకు మరియు నిరాశ్రయులకు పండ్లు పంపిణీ చేశారు అనంతరం యువజన కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటువంటి వివక్ష లేకుండా అన్ని ప్రాంతాలను గొప్పగా అభివృద్ధి చేసిన వ్యక్తి స్ఫూర్తి ప్రధాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో ఏ నాయకుడు ప్రవేశపెట్టలేదని అన్నారు ముఖ్యంగా ఫీజు రీయింబర్స్మెంట్ తో పేద మధ్యతరగతి విద్యార్థులు ఇప్పటికీ ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు అంటే అది రాజశేఖర్ రెడ్డి చలవ నే అని ఆరోగ్యశ్రీ వంటి గొప్ప పథకంతో పేదలకు కార్పొరేట్ వైద్యం సైతం చేరువ చేశారని అన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన చేసిన ప్రతి ఒక్క పని ప్రతి ఒక్క పథకం దేశానికి దిక్సూచి లా మారాయని ప్రజలకు వచ్చిన కష్టాన్ని తనకు వచ్చిన కష్టంగా భావిస్తూ నిత్యం ప్రజాసేవలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ తన చివరి శ్వాస వరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బ్రతికిన మహానుభావుడు వైయస్సార్ అని కొనియాడారు ఈ కార్య క్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందమల్ల బాబు, దుబాసి బాబు బత్తిని రవీందర్ గౌడ్(బి ఆర్ గౌడ్),ముక్క రమేష్, జంగ అనిల్ కుమార్, చల్లూరి విష్ణు వర్ధన్, కొంద్ర నాగరాజు, కుక్కముడి రాజేష్, కొంద్ర వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వరంపల్లి వద్ద జాతీయ రహదారిని

# పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్.



ప్రజా గొంతుక కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్ 02.24.

జిల్లా కలెక్టర్ ఆసీస్ సాంగ్వన్ సోమవారం బిక్కునూరు మండలం రామేశ్వరంపల్లి నుండి కామారెడ్డి పట్టణం వరకు నాలుగు వరసల జాతీయ రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి అధిక వర్షాలతో జాతీయ రహదారి దెబ్బతిని గుంతలు పడ్డ ప్రాంతాలలో వెంటనే మరమ్మత్తులు చేసి వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.

# కొరపల్లి గ్రామములో వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొరపల్లి గ్రామములో డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించనైనది. 62మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది. ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి, వారి రక్త పూతల నమూనాలను సేకరించి వైద్య పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించనైనది. 3 గురికి ఆర్ డీ టి కిట్స్ ద్వారా పరీక్షలు చేయనైనది. అదేవిధంగా జమ్మికుంట లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి, 52 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇద్దరు విద్యార్థులకు మలేరియా కిట్స్ ద్వారా మలేరియా జ్వర పరీక్షలు చేయడం జరిగినది. కొరపల్లి గ్రామములోని ప్రజలకు మరియు హాస్టల్ లోని విద్యార్థులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగహన కల్పించనైనది. వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పై కూడా అవగహన కల్పించనైనది. దోమలు కుట్ట కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం మరియు మంగళవారం డ్రై డే కార్యక్రమము చేయాలనీ కొరపల్లి గ్రామస్తులకు సూచించారు. హాస్టల్ లోని విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై అవగహన కల్పించి నారు. ఈ వైద్య శిబిరములలో డాక్టర్ హిమబిందు, డాక్టర్ మహోన్నత పటేల్, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంఎస్ రజిత, మంజుల, కె. రజిత మరియు హాస్టల్ ప్రిన్సిపాల్ లచ్చయ్య మరియు ఆశా కార్యకర్తలు ఇందిరా, రాజేశ్వరి, సంధ్య మరియు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద నీటి దాటికి

# మొబైల్ షాప్ ధ్వంసం



ప్రజా గొంతుక /కేసముద్రం/ సెప్టెంబర్/ 2

కేసముద్రంలో రెండు రోజులుగా కుండపోతగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో భారీగా వరద నీరు చేరడం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అంబేద్కర్ సెంటర్ నలుమూలల దుకాణాలు, ఇండ్లలో భారీగా వరద నీరు చేరి అతలాకుతులం చేసింది. సెంటర్లోని ధీరజ్ సెల్ వరల్డ్ దుకాణంలో చేరిన వరద నీటి దాటికి ఫర్నిచర్,మొబైల్ యాక్సెసరీస్ మొత్తము ధ్వంసం అయ్యాయి. మొబైల్ షాప్ యజమాని సుమారు మూడు లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయవలసిందిగా కోరారు.

# వైయస్ఆర్ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



ఇల్లందకుంట మండల కేంద్రంలో డి సి సి అద్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ మరియు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆదేశాలతో వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15 వర్ధంతి సందర్భంగా 18 గ్రామాల కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతు వైఎస్ఆర్ ప్రజా క్షేత్రంలో ఓటమి ఎరుగని నేతగా జన హృదయాలను గెలుచుకునీ నేటికీ వారు దూరమై 15 ఏళ్ళు గడిచినా ప్రజలకు వారు అందించించిన సంక్షేమ పథకాలకాలైన రైతులకు ఉచిత విద్యుత్ ,ఇందిరమ్మ ఇళ్లు,ఆరోగ్య శ్రీ,108 అంబులెన్స్ రూపంలో బ్రతికే ఉన్నారు రైతుకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఘనత వైఎస్ఆర్ కు దక్కుతుంది తరువాత 2 లక్షల రుణమాఫీ తో సిఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క దక్కుతుంది అన్నారు రాజశేఖర రెడ్డి పాలన స్ఫూర్తితో కాంగ్రెస్ కార్యకర్తలం అందరం రానున్న రోజులలో 6 గ్యారంటీ లను ఇంటింటికీ చేరవేస్తామని ఇందిరమ్మ ఇళ్లు 2500 రూపాయలు మహిళలకు పింఛన్ల అందించేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి సెక్రటరీ గూడెపు సారంగపాణి, బిసి సెల్ అద్యక్షులు అరెల్లి రమేష్ గౌడ్ ,మహిళా నాయకురాలు మానస కాంగ్రెస్ నాయకులు మహిపాల్ యాదవ్,దంసాని తిరుపతి , మంకు ఐలయ్య,మేకల సురేష్ ,ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,మర్రి వీరారెడ్డి,గడ్డి శ్రీనివాస్,సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గుడేపు ఓదెలు,ముద్రబోయిన రాములు,ముడేడ్ల రమేష్ ,మధన్ రావు, జెలెందర్ రెడ్డి కుమారస్వామి,రాజేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్, ఎండి రఫీ ,సుధాకర్ రెడ్డి, రెడ్డీ సారంగం,భోగం చిరంజీవి,రమేష్,బండి మల్లయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్,సుమన్,రాజు ఎన్ ఎస్ యు ఐ నాయకుడు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ఇరుముడి

# కార్యక్రమములో పాల్గొన్న ప్రణవ్..



కొత్తకొండ వీరభద్రున్ని దర్శించుకున్న ప్రణవ్.
హుజురాబాద్ ప్రజలు సుభిక్షంగా ఉండాలి.
కాలి నడకన మంత్రితో గుట్టపైకి ఎక్కి పూజలు చేసిన ప్రణవ్.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి నక్షత్ర మాలధారణ విరుముడి కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రణవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై కొలువై ఉన్న శివలింగాన్ని మెట్లమార్గం ద్వారా మంత్రితో కాలినడకన వెళ్లి దర్శించుకున్నారు. హుజురాబాద్ ప్రజలు సుభిక్షంగా,పాడి పంటలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

## రామేశ్వర్ పల్లి గ్రామం లో ముంపుకు గురైన డబుల్ బెడ్ రూమ్ లను

# పరిశీలించిన. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

పజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి 2 సెప్టెంబర్ 2024.



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం బిక్నూర్ మండలం రామేశ్వరంపల్లి గ్రామంలో ముంపుకు గురైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మరియు వారి కోసం అప్పర్ ప్రైమరీ స్కూలులో ఏర్పాటు చేసిన తాత్కాలిక పునరావాస శిబిరంను అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా పునరావాస కేంద్రాన్ని పరిశీలించి బాధితులకు ఆహారం ఇతర సౌకర్యాలను పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆహారం అందించాలని, పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని, ఇతర సౌకర్యాలని పక్కాగా ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం టూ బీచ్ కే ఇండ్లను పరిశీలించి చెరువు నీరు ఇండ్ల వరకు ఉండి నీరు నిలవడానికి కారణాలను ఇరిగేషన్ శాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల చుట్టూరు నిలిచిన వాన నీటిని త్వరగా పక్కకు మళ్ళించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెరువు కట్టను పరిశీలించి చెరువుగంటకు ప్రమాదం ఏర్పడితే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట కామారెడ్డి ఆర్డీవో రంగనాథ రావు, ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాస్, డిపిఓ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ రవికుమార్, ఎంపీ ఓ రవికిరణ్, పోలీస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

# తండు కృష్ణయ్య గౌడ్ మృతి బాధాకరం

మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి :



డిండి మండలం బొగ్గులదోన గ్రామానికీ చెందిన తండు కృష్ణయ్య గౌడ్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం బొగ్గులదోన గ్రామంలో కృష్ణయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట రాజినేని వెంకటేశ్వర రావు, గిరమోని శ్రీనివాస్, గొడుగు వెంకటయ్య, బొడ్డుపల్లి జయంత్, గుర్రం సురేష్, ఎం డి రషీద్, వెంకటేష్, ఎం డి బాసీత్, షేక్ అన్వర్ తదితరులు ఉన్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మెగా ఫ్యాన్స్ మరియు జనసేన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



సినిమా ఇండస్ట్రీలో పవర్ స్టార్ రాజకీయ లలో ప్రజల స్టార్ గా ఎదిగి కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకొని జనసేన పార్టీని స్థాపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోటీ చేసిన ప్రతి స్థానంలో గెలుపొంది కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి గా గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధి దేశాభివృద్ధి ని భావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మెగా అభిమానులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీఆంజనేయస్వామి గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మొక్కలు నాటారు అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకొని రక్తదాన కార్యక్రమం నిర్వహించి అనాధాశ్రమాలలో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెగాఫ్యాన్స్ రాష్ట్ర నాయకులు మరియు ఏ ఎస్ ఆర్ వృక్షం చైర్మన్ ఆవుల సైదేశ్వరరావు మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా రాజకీయ లలో ప్రజలు తో కలిసి ప్రజ సమస్య లపై ఎన్నో పోరాటాలు చేసి ఈ రోజున ప్రజలు మరియు అభిమానుల ఆశీస్సులు తో రాజకీయ చరిత్రలో తిరుగులేని విజయాన్ని అందుకొని నేడు ఆంధ్రప్రదేశ్ లో ఉపముఖ్యమంత్రి గా ప్రజలకు అభిమానులు కు ప్రజ సేవ చేస్తున్న ప్రజల స్టార్ పవన్ కళ్యాణ్ మరెన్నో ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నామని పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసినారు. ఈ కార్యక్రమం లో శీలం నాగరాజు. జె ఆర్ కె నాయుడు. ధగడ్ గోపి. కస్తూరి సురేష్. కొల్లు నవీన్. హాసాన్ మియా సైదులుయాదవ్. రాజు. వెంకన్న. అవతార్ మధు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు రుణమాఫీ వర్తింపజేయాలి




ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు డి. సీతామాలక్ష్మి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: రైతులతో పాటుగా డ్వాక్రా మహిళలకు కూడా రుణమాఫీ పథకాన్ని వర్తింపజేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యులు డి. సీతామాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దుమ్ముగూడెం మండలం యలమంచి సీతారామయ్య భవనంలో కాశీనగరం మాజీ సర్పంచ్ పూణెం. కనకదుర్గ అధ్యక్షతన నిర్వహించిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల మహాసభ లో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు డి. సీత హమాలక్ష్మి మాట్లాడుతూ రైతులకు ఏ విధంగా అయితే బ్యాంకు రుణాలు మాఫీ చేశారో అదేవిధంగా మా డ్వాక్రా మహిళలు ఉన్న బ్యాంకు రుణాలు రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఇంటి స్థలాలు లేని వారికి వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇల్లు కట్టి ఇవ్వాలని అన్నారు, అరులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఒంటరి మహిళలకు. వితంతువులకు. వికలాంగులకు వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని హామీ ఈ సందర్భంగా కేంద్రారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, ఈనెల 12వ తేదీన జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, ఈ మహాసభ లో పాల్గొన్నవారు జిల్లా నాయకురాలు ఎన్. లీలావతి, మచ్చా రామదేవి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గౌతమి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ మిడియం జయ, మడివి విజయలక్ష్మి, శ్వేత, అలివేలి, మడకం లక్ష్మి, కొమరం భద్రమ్మ, నాగమణి, సోయం సావిత్రి, సోంది కమల, సుభద్ర, జ్యోతి, సంధ్య, సుశీల, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ తో పోస్టర్ ఆవిష్కరణ



యాదాద్రి సెప్టెంబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంబంధించిన పోస్టర్.ను. సోమవారం నకిరేకల్ లో తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ తో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య మల్లం వెంకటేశం గంధం మల్ల. మల్లమ్మ. మంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఉస్మాన్ నగర్ ముంపు ప్రాంతంలో పర్యటించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి మునిసిపాలిటీ లోని ఉస్మాన్ నగర్ లో పర్యటించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 2 చిక్కిరి శ్రీకాంత్

ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జలపల్లి మున్సిపాలిటీ ప్రకారంగా స్పెషల్ ఫండ్ గతంలో 50 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అట్టి నిధులను అడ్డుకోవడం వల్ల ఈ దుస్థితి జలపల్లి మున్సిపాలిటీలో ఏర్పడిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు తక్షణమే మహేశ్వరం నియోజకవర్గానికి స్పెషల్ ఫండ్ నిలిపివేయడం జరిగిందో అట్టి స్పెషల్ ఫండ్ త్వరితగతిన మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రాంతంలో తక్షణమే ఒక మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, మున్సిపల్ కమిషనర్ వాణి, మరియు డి ఈ , ఏఈ , మరియు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఏమ్మెల్యే రవీంద్ర కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి :



డిండి మండలం గోనబోయినపల్లి, ప్రతాపు నగర్ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఇటీవలే చనిపోవడంతో ఆ కుటుంబా సభ్యులను మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. అలాగే గోన బోయినపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్దర్ శీనుకు కాలుకు గాయం కావడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట రాజినేని వెంకటేశ్వర రావు, చింతపల్లి సుభాష్ గౌడ్, గొడుగు వెంకటయ్య, మాధవయ్య, గద్దర్ శ్రీను, గుర్రం సురేష్, బాసీత్ తదితరులు ఉన్నారు.

# మరపురాని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: మరపురాని మహానేత మాజీమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ చెంచల శ్రీనివాస్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రెడ్ హౌస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు కక్కిరేణి శ్రీనివాస్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజలకు ఎన్నో పథకాలు అమలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు పనిచేయాలన్నారు. ప్రజలకు చేరువయ్యే పలు సంక్షేమ పథకాలు ప్రారంభించి చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఇప్పుడున్న ప్రతి నాయకుడు ఆయన అడుగుజాడల్లో నడవాలని, అలాంటి పరిపాలన అందించిన ఆయన మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ, కాంగ్రెస్ నాయకులు నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి, వెన్న మధుకర్ రెడ్డి, అన్నమయ్య రాము, రావుల రాం బాబు, గాజులరాంబాయమ్మ, దివ్య, తదితరులు పాల్గొన్నారు




# జిల్లా మైనార్టీ నాయకులు, వైయస్సార్ వీరాభిమాని ఎండి సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో



ఘనంగా దివంగత మాజీ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్, రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా నాయకులు వైయస్సార్ వీరాభిమాని ఎండి సాజిద్ ఖాన్, వైయస్సార్ అభిమానుల, ఆధ్వర్యంలో సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలయజ్ఞ ప్రదాత, రాజీవ్ ఆరోగ్యశ్రీ, పెన్షన్ లు, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పెట్టి భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచారని, కాంగ్రెస్ పార్టీ కి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో మీసాల ప్రసాద్, చెరుకు పెంటయ్య, ఎం, రాము, కనుక ప్రసాద్, రిటైర్డ్ ఎస్ఐ ఎండి మజీద్, షేక్ షబ్బీర్, సామ శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి పల్లి రాములు, కనుక రాంబాబు, పటాన్ రంజాన్, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటన సందర్భముగా బి/బి గురించి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కు రాచకొండ కమిషనర్ సుదీర్ బాబు పోలీస్ స్టేషన్ చౌటుప్పల్ కు వచ్చి సిఎం బి/బి ను పర్యవేక్షించినారు. ఆ తరువాత పోలీస్ స్టేషన్ చౌటుప్పల్ ను సందర్శించి సిబ్బందికి, అదికారులకు తగు సూచనలు ఇచ్చారు. మరియు గణేశ్ నిమజ్జనం గురించి మల్కాపురం చెరువును సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించినారు.



# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోండి

## డాక్టర్ జానకిరామ్ చౌహాన్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక మాజీ సర్పంచ్,డాక్టర్ జానకిరామ్ చౌహన్ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.లేదంటే మలేరియా, ఫైలేరియా,చికెన్ గున్యా,డెంగ్యూ, టైపాయిడ్ జ్వరాలు దోమకాటు వల్ల వస్తాయని అన్నారు.ముఖ్యంగా నీరు కలుషితం కావడం వల్ల టైఫాయిడ్ జ్వరం (డయేరియా) నీళ్ళ విరేచనాలు (డీసెంట్రీ) బంక విరేచనాలు (గ్యాస్ట్రో ఎంట్రైటీస్) అతిసార వ్యాధి మొదలగు వ్యాధులు వస్తాయని తెలిపారు.అదేవిధంగా మీ ఇంటి పరిసరాల దగ్గర దోమలు పెట్టె లార్వాలను గుర్తించి అవి గుడ్లు పెట్టకుండా వాటిమీద క్రిమి సంహారక ద్రావణం చల్లడం వల్ల అవి నాశనమవుతాయని సూచించారు.గ్రామ ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను తప్పకుండా పాటించాలని కోరారు.వారానికి ఒక రోజు మీ ఇండ్లల్లో ఉన్న హౌస్ లలో తొట్టేలలో నిల్వ ఉంచిన నీటిని పారబోసి కొత్త నీటిని నింపుకోవాలని,అలాగే పాత టైర్లు పాత కూలర్లు పాడేయ్యాలని పూల కుండీలలో ఉండే నీటిని పారబోసి కొత్త నీటిని నింపుకోవాలని అన్నారు.వర్షం పడ్డప్పుడు గుంతలలో నీటి నిల్వలు లేకుండా చేయడం వల్ల దోమలు, లార్వాలుగా ఆ తర్వాత గుడ్లుగా అనంతరం దోమలుగా రూపాంతరం చెంది వాటిని అభివృద్ధి చేసుకుంటాయి.అలా కాకుండా ఉండాలంటే గుంతలను ఎప్పటికప్పుడు మట్టితో కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలిపారు. అలాగే వర్షాకాలం అయిపోయే వరకు కూడా హెల్త్ సిబ్బంది మరియు పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసేలా ఉన్నతధికారుల దృష్టికి తీసుకోని వెళ్ళాలి.ప్రభుత్వ వైద్య సిబ్బంది ప్రజల ప్రాణాలను రక్షించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

# అపర భగీరథుడు వైయస్ఆర్

వైయస్ఆర్ కు ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు
డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,
బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్



కుల్కచర్ల ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్.ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు వైఎస్ఆర్ ప్రజా క్షేత్రంలో ఓటమి ఎరుగని మహా నేతగా,జన హృదయాలను గెలుచుకునీ నేటికీ వారు దూరమై 15 ఏళ్ళు గడిచినా ప్రజలకు వారు అందించించిన సంక్షేమ పథకాలు, రైతులకు ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్లు,ఆరోగ్య శ్రీ,108 అంబులెన్స్ రూపంలో బ్రతికే ఉన్నారని కొనియాడారు.మొట్టమొదటి సారిగా రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఘనత వైఎస్ఆర్ కు దక్కుతుందని అన్నారు.తరువాత 2 లక్షల రుణమాఫీతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క కు దక్కుతుంది అన్నారు.రాజశేఖర రెడ్డి పాలన స్పూర్తితో కాంగ్రెస్ కార్యకర్తలం అందరం రానున్న రోజులలో 6 గ్యారంటీలను ఇంటింటికీ చేరవేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు,2500 రూపాయలు మహిళలకు పింఛన్లు అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ ఎంపీపీ అంతారం అంజిలయ్య గౌడ్,తిరుమలాపూర్ వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ ఆనందం,మండల యూత్ అధ్యక్షులు జంగయ్య,మోర వెంకటయ్య,రఘునాథ్ రెడ్డి,ముజాహిద్పూర్ బోయిని కృష్ణయ్య,శివ,పీరంపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన...

శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు
స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి...







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి మండలం మరియు పట్టణానికి చెందిన 337 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ 91,31,500 /- (తోభై ఒక లక్షల ముప్పై ఒక వేల ఐదు వందల రూపాయలు)విలువగల చెక్కులు పంపిణీ..అనంతరం పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 118 మంది లబ్ధిదారులకు 34,80,500 /- ముప్పైనాలుగు లక్షల ఎనభైవేల ఐదు వందల రూపాయల) విలువగల చెక్కులను పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పెద్దపల్లి నియోజకవర్గంలో 1176 మంది లబ్ధిదారులకు ఇప్పటి వరకు 3.05 కోట్ల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేయడం జరిగిందని పేర్కొన్నారు.తదుపరి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి ఆర్కె గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వై. యస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ,,ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణమాఫీ ప్రకటించారని ఎన్నికల హామీకి కట్టుబడి ఉండి రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది. అర్హులైన ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందని ప్రతిపక్షాలు చేసే విమర్శలను రైతుల నమ్మకూడదని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్నిచోట్ల సాంకేతిక లోపాల వల్ల, మరికొన్ని చోట్ల బ్యాంకుల తప్పిదం వల్ల రైతులకు రుణమాఫీ అందలేదని వాటన్నిటిని సవరించి పూర్తిస్థాయిలో రుణమాఫీ అందజేస్తామని రైతులు నిరాశ చెందవద్దని పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పుడు రుణమాఫీ ఎక్కడ జరిగిందో బిఆర్ఎస్ నేతలు చూపెట్టాలన్నారు.వచ్చే ఖరీఫ్ సీజన్లో సన్న వడ్లు వేసుకున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ చెల్లిస్తుందని అన్నారుఎన్నికల హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల వారిగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూన్న మని అన్నారు.ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరించాలని వారు కోరారు..ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మరపురాని మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి

వై యస్ ఆర్ కు ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల కేంద్రం లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలొ నేడు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస .లక్ష్మా రెడ్డి ఈ సందర్భంగా వారు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన రైతు రుణమాఫీ, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే 108,ఆరోగ్య శ్రీ, నిరు పేద విద్యార్యుల ఉన్నత చదువుల కోసం ఫీజ్ రి ఎంబర్స్మెంట్ , రైతులకు ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశపెట్టిన గొప్ప మనసున్న మారాజు దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగోజు నర్సింహా చారి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు కట్టేకోల హన్మంతు గౌడ్, బత్తిని ఉప్పలయ్య గౌడ్, నాగం లక్ష్మా రెడ్డి, జన్నాయికోడే యుగేందర్,దొంతరబోయిన భాస్కర్,ఎం డి కరీం,ఎలగందుల శ్రీను, బొంత అంజయ్య, కోరే మల్లేశం, జెట్ట శ్రీశైలం, కొండపల్లి ముత్యాలు,బండ శ్రీను , చిత్తర్ల అనిల్, తొండల అనిల్, గడ్డం హరీష్, పంజాల వివేక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే సమగ్ర కుల గణన మొదలుపెట్టాలి

బీసీ ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు
/బెల్లి చంద్రశేఖర్ యాదవ్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



బీసీ 42% రిజర్వేషన్ల కోసం మరియు సమగ్ర కుల గణన కోసం ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహాసభ బత్తుల సిద్దేశ్వర్లు ని గాంధీ హాస్పిటల్ లో బెల్లి చంద్రశేఖర్ యాదవ్ కలిసి మద్దతు తెలిపి, పరామర్శించి ఆరోగ్య సమాచారము తెలుసుకున్నారు.ఆమరణ దీక్షకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని సమగ్ర కుల గణన మొదలుపెట్టాలని కోరారు.

## అక్రమంగా నిల్వ ఉన్న ఇసుక కుప్పలను వేలంపాట

# వేయడం జరిగింది..

జమ్మికుంట తహసీల్దార్ రమేష్ బాబు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్





కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల తేదీ. 02.09.2024 సోమవారం రోజున ఉదయం 11.00 గం. ల కు జమ్మికుంట మండలంలోని తనుగుల రెవెన్యూ గ్రామ శివారు శంబునిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పరిమళ కాలనీలో అక్రమంగా నిల్వ ఉన్న (1500) ట్రాక్టర్ ట్రిప్పుల ల ఇసుక కుప్పలను జమ్మికుంట మండల తహసిల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకొని మొత్తం ఇసుకను ఒకే లాటుగా వేలం నిర్వహించగా శంభునిపల్లి గ్రామానికి చెందిన యన్. రమేశ్ అత్యధికంగా %=ం%.53,00,000.00 (అక్షరాలా యాభై మూడు లక్షల రూపాయలు) పాట పాడి వేలంలో ఇసుకను దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు,

ఆర్ ఐ శంకర్ ,రెవెన్యూ సిబ్బంది తిరుపతి ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, మాధవరావు,తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కు ప్రణవ్ ఘన నివాళి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వొడితల ప్రణవ్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైయస్సార్ అందించిన సేవలను ఆయన కొనియాడారు. వైయస్సార్ ఆశయ సాధనలో ప్రతి కార్యకర్త పాలు పంచుకోవాలని ప్రణవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరుట్ల తహశీల్దార్ కార్యాలయం చుట్టూ జలమయం

# అక్రమ నిర్మాణాలవల్లే ఈ దుస్థితి

ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



రాష్ట్రంలో రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు జగిత్యాల జిల్లా కోరుట్ల తహశీల్దార్ కార్యాలయం చూట్టూ జలమయంగా మారిందని చెరువులు కుంటలు కబ్జా చేస్తు అక్రమ నిర్మాణాలు చేయడం వల్లే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు.

సోమవారం కోరుట్లలో జలమయం అయినా ప్రాంతాలను కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ పక్షాన వివిధ సంఘాల నాయకులతో కలిసి పర్యవేక్షించారు అనంతరం తహశీల్దార్ ఇట్యాల కిషన్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలో ఆదర్శనగర్, ముత్యాల వాడ,అయిలాపూర్ రోడ్,తాళ్లచెరువు లోతట్టు ప్రాంతాలు ఇంక కొన్ని వార్డులు జలమయం అయ్యాయని పేర్కొన్నారు. వాగు పరివాహక ప్రాంతం చెరువులు కుంటలు బఫార్ జోన్ లలో అక్రమ నిర్మాణాలు చేయడం కోరుట్లలో ఆనవాయితీగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లో తీసుక వచ్చిన హైడ్రా తరహా చట్టాన్ని కోరుట్లలో కోడ్రా పేరిట చట్టాన్ని తెచ్చి అక్రమ నిర్మాణాలపై కొరడా జులుపించి ప్రభుత్వ స్థలాలను కాపాడలని ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం నాయకులు చింత భూమేశ్వర్, ఇట్యాల రాజేందర్, షాహేద్ మహ్మద్ షేక్, ఎలిశెట్టి గంగారెడ్డి, ఆలీ నవాబ్, శనిగారపు రాజేష్, సురేష్, ప్రసాద్, అఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

డిండి మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత

# నమోదు కార్యక్రమం,



ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి :

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం డిండి మండలం కందుకూరు గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేంధర్ రెడ్డి, బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏ టి కృష్ణ హాజరై సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల నుండి వచ్చేనెల అక్టోబర్ 15 వరకు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అత్యధిక సభ్యత నమోదు చెయ్యాలని అన్నారు. ఈ సందర్బంగా డిండి మండలంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నిర్వహించాలని అన్నారు. బీజేపి సభ్యత్వలను అధిక సంఖ్యలో ప్రతీ బూత్ లో 200 వందలకు పైగా సభ్యత్వాలను నమోదు చేసి నల్లగొండ జిల్లాలో డిండి మండలాన్ని మొదటిస్థానం లో నిలపాలని అన్నారు అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,ఎంపిటిసి, జెట్పీసి, వార్డ్ మెంబర్లుగా గెలిపించుకోవాలని ప్రతి బిజెపి కార్యకర్త గ్రామాలలో క్రియాశీలకంగా పనిచేసి అధిక సంఖ్యలో సభ్యతాలు నిర్వహించాలని అన్నారు. అలాగే 100 సభ్యత్వాలు చేపించిన వారికే క్రియాశీల సభ్యత్వం వస్తుందని క్రియాశీలక సభ్యత్వం వచ్చిన వారికే పట్టణ, మండల, జిల్లా స్థాయిలో పార్టీ బాధ్యతలు వస్తాయని ప్రతి ఒక్కరూ ప్రతి పోలింగ్ బూత్ లో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బర్పటి కొండల్, గాయాల రాఘవేంద్ర, కుంభం రామకృష్ణ, సోమిడి రాజు,దండేత్కర్ శ్రీను, సాయి,ఆంజనేయులు, వెంకటేష్,నరేష్, సురేష్, అంజి, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి భవన్లో రాజశేఖర్ రెడ్డి

# వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



రాజశేఖర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని లోటు...
కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు ఘన నివాళులు అర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ మహానేత పేదల పెన్నిధి పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తు చేసుకున్నారు వారు నిరంతరం పేద ప్రజల శ్రేయస్సు కోసమే ఆలోచించే వారన్నారు అలాంటి మహనీయుని కోల్పోవడం తెలుగు ప్రజలకు బాధాకరమైన విషయం అన్నారు ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు వారి పనితనంతో యావత్ భారతదేశం చూపు తనవైపు చూసేలా చేశారన్నారు జనం కష్టసుఖాలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రలో ప్రజల రైతుల కష్టాలను చూసి చలించిపోయారు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఎంతో నిజాయితీగా నిబద్ధతతో కృషిచేసిన వ్యక్తి వైఎస్సార్ అన్నారు పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం కల అనుకుంటే ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి వారి కలను నిజం చేశారన్నారు ఉన్నత చదువులు కొనలేమని భావించిన సరస్వతీపుత్రులకు ఫీజు రియంబర్స్మెంట్ వరం కల్పించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు నిరుపేద ముస్లిం యువతకు విద్యా ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం పండు టాకులకు పింఛను ఇచ్చి వారి ఆకలి తీర్చారు తినే అన్నం మెతుకుల్లో ఆయన కట్టించిన ఇందిర మహిళలను తమకు పునర్జన్మ ప్రసాదించిన రాజశేఖర్ ని తలుచుకొని నేటికీ కన్నీరు పెడుతున్నారని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు దేశానికి వెన్నుముక వ్యవసాయమేనని బలంగా విశ్వసించి సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతూ జలయజ్ఞం ఆరంభించారు ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు అండగా నిలిచారు రైతు రుణాలు మాఫీ చేసి లక్షల రైతు కుటుంబాలు వెలుగులు నింపారు పాదయాత్ర అనంతరం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి 2004 మే నెలలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైయస్సార్ రెండు రూపాయలకే కిలో బియ్యం రైతులకు ఉచిత విద్యుత్ 108 అంబులెన్స్ సర్వీస్ ట్రిపుల్ ఐటీల ఏర్పాటు సహా ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఇలా తన ప్రజా రంజక పాలనతో ప్రత్యేక స్థానం సంపాదించారన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మైపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం జిందం లక్ష్మీనారాయణ మోర్తాడ్ లక్ష్మీనారాయణ పట్టణ కార్యదర్శి మ్యాకల నర్సయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ మాజీ కౌన్సిలర్ సోగ్రాభి శ్రీరాముల అమరేందర్ నేమూరి భూమయ్య చిట్యాల లక్ష్మీనారాయణ ఏ ఆర్ అక్బర్ సదుల వెంకటస్వామి చిలివేరి విజయ్ తెడ్డు విజయ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మండలా అభివృద్ధికి

# సహకరించాలి.

రామారెడ్డి మండలం తాజా మాజీ జడ్పీటీసీ మరియు
జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి
ప్రజాగొంతుక. రామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్. 02.24.



మండలాభివృద్ధి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సోమవారం ఎమ్మెల్సీ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ రైడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి కోరారు. మహేష్ కుమార్ గౌడ్ కార్యాలయంలో మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి లబ్దిదారునికి అందే కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని, ప్రభుత్వ పాఠశాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరినట్లు మోహన్ రెడ్డి తెలిపారు.

## పలు శాఖల అధికారులతో సమీక్ష

# సమావేశం లో ఎమ్మెల్యే జారే

ప్రజా గొంతుక సెప్టెంబర్ 2 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం లో ములకలపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. మండలంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పనుల పురోగతి ముఖ్యంగా పారిశుధ్యం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలలో సమస్యలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని మండల ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయకులు,అధికారులు,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి దేవాలయంలో

# శ్రావణమాసం పూజలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయం శ్రావణమాసం సోమవారం సందర్భంగా దేవాలయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం మరియు సహస్ర లింగార్చన కార్యక్రమం వేద పండితులచే ఘనంగా భక్తుల సహకారంతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు వేదపండితులు పెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిల్ల మురళి, కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రంవెంకటేశం, పోలోజు శ్రీలత శ్రీనివాస్, తూర్పాటి నరసింహ,కార్యక్రమం ధాతలు మంచి కంటి భాస్కర్ గుప్తా, మొగుదాల రమేష్, తాడూరు వెంకటేశం, ఎరుకల శ్రీకాంత్, భరత్,కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఆకుల ఇంద్రసేన రెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉడుగు మల్లేష్,మునుకుంట్ల సత్యనారాయణ, ఉప్పల కృష్ణ,ఎరుకల మల్లేష్, బొబ్బిళ్ళ శ్రీరాములు, ఉడుగు శ్రీనివాస్, ముత్యాల భూపాల్ రెడ్డి, దాకోజు లక్ష్మీనారాయణ, దేవరకొండ భూపాల్ చారి, జక్కర్తి శేఖర్, చిలువేరు శ్రీశైలం, బొబ్బిల్ల కాళేశ్, ఉడుగు వెంకటేష్,వర్కాల రవి, సంగమేశ్వర్,బొబ్బిల రాజేందర్, ఉడుగు రమేష్, మహిళా భక్తులు ముట్టుకులోజు నీరజ, గుర్రం విమల, బొబ్బిళ్ళ సంధ్య, ఉప్పల కుసుమ, గర్దాస్ లక్ష్మి, నిమ్మల అండాలు, కీర్తన, మాధవి, సుజాత, లావణ్య, పారిజాత, కొంపల్లి లక్ష్మి, శమంతకమణి, సీతారామచంద్ర స్వామి దేవాలయం అర్చకులు పెద్ది కిషోర్ శర్మ. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన పరిగి

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్
గండీడ్ సెప్టెంబర్ 2



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని రెడ్డిపల్లి గ్రామంలో తాగునీటి సమస్య గురించి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోయిన తక్షణమే ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి బోర్ బండిని పంపించి బోర్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. భగవంతు రెడ్డి. రఘురాం రెడ్డి. మోహన్ రెడ్డి. జి రవీందర్ రెడ్డి. గొల్ల సాయిలు. గాజుల అంజిలయ్య. గాజుల మల్లప్ప. గాజుల కృష్ణయ్య. గాజుల గోపాల్ డబ్బా. దోమ గోవర్ధన్ రెడ్డి. టి మహిపాల్ రెడ్డి. పల్లె మహిపాల్ రెడ్డి. బోయిని మల్లేష్. గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రమదానం చేసిన

# రాయిపల్లి రైతులు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్( ఎం)



ఆత్మకూర్ మండల పరిధిలో రాయి పల్లి గ్రామంలో ఈరోజు తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ జెట్ట శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయిపల్లి వద్ద బిక్కేరు పై నిర్మించిన ఫీడర్ ఛానల్ లో ఆత్మకూరులో ఉన్న వీర్ల చెరువులోకి నీళ్లు వెళ్లే తలుపులలో మొత్తం చెత్త చెదారం తో నిండిపోవడంతో నీళ్లు వీర్ల చెరువులోకి పోకుండా మళ్లీ బిక్కేరులోకే నీళ్లు వృధాగా పోతుంటే రాయిపల్లి రైతులు శ్రమదానం చేసి శుభ్రపరచడం జరిగింది. ఎప్పుడో నలభై సంవత్సరాల క్రితం నిర్మించిన ఫీడర్ ఛానల్ కు గేట్లు లేక ఉన్న 9 తూములు శిథిలావస్థకు చేరుకొని, రక్షణ గోడలకు రంధ్రాలు పడి, ఫీడర్ ఛానల్ కాలువ మొత్తం చెత్తాచెదారంతో నిండిపోయి చెరువులోకి నీళ్లు పోకుండా మళ్లీ బిక్కేరు వాగులోనే కలుస్తున్నాయి. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే మొత్తం కూలిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చిన్న నీటి వనరులను కాపాడాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.మచ్చ గిరి, బి. సాయి, బి. నవీన్, పి. హరీష్ ,ఈ సురేష్. తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా వైయస్సార్ వర్ధంతి

నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ
ప్రజా గొంతుక సెప్టెంబర్ 2 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డి పల్లి మండలం లో వైస్సార్ 15 వ వర్ధంతి సందర్భంగా వారికీ నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ. జననేత డాక్టర్ వైయస్సార్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా,అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లో ఉన్న వైస్సార్ విగ్రహానికి పూల మాల వేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధి. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ఎంతో నిజాయతీగా,నిబద్ధతతో కృషి చేసిన వ్యక్తి వైఎస్సార్ అని పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం కల అనుకుంటే. ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి వారి కలను నిజం చేశారు అని ఉన్నత చదువులు కొనలేమని భావించిన సరస్వతీ పుత్రులకు ఫీజు రీయింబర్స్ మెంట్ వరం కల్పించిన ఘనత వైఎస్సార్‌కు దక్కింది అని మాట్లాడారు. నిరుపేద ముస్లిం యువతకు విద్యా ఉద్యోగావకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం అని పండుటాకులకు పింఛను ఇచ్చి వారి ఆకలి తీర్చారు. తినే అన్నం మెతుకుల్లో,ఆయన కట్టించిన ఇందిరమ్మ ఇళ్లలోనూ,తమకు పునర్జన్మ ప్రసాదించిన రాజశేఖరుడిని తలుచుకుని వారికీ ఘన నివాళులు అర్పించడం జరిగింది అని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు,వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి.లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలి ,

ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో డెంగ్యూ , టైఫాయిడ్ , మలేరియా పరీక్షలు చేయాలి.
ప్లేట్ లెట్ మిషన్లు ఏర్పాటు చేయాలి.



ప్రజా గొంతుకు న్యూస్ (ప్రతినిధి )సెప్టెంబర్ 2 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మచ్చ వెంకటేశ్వర్లు,రేపాకుల శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సోమవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు, అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ , టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్యా జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు, ప్రజలు ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వారు విమర్శించారు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులలో ప్లేట్ లెట్స్ మిషన్లు లేక రోగులను ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తున్నారని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా, మలేరియా పరీక్షలు చేసేవిధంగా సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు, అదేవిధంగా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతి కుటుంబానికి దోమ తెరలు పంపిణీ చేయాలని, గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ఫాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు,వినతిపత్రం స్వీకరించిన జిల్లా కలెక్టర్ రక్తం పరీక్షల నిర్వహణ కు కావలసిన పరికరాల కోసం ఆర్డర్ పెట్టామని , ఖాళీ పోస్టుల భర్తీకి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి వినోద,మర్కం చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు తేజావత్ వెంకన్న,కోట బాలక్రిష్ణ, సిద్దెల రాములు,రఘు, జబ్బ సంధ్యారాణి,నాగదుర్గ,రుహీన,మెస్సు రామకోటమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సమస్యలపై డాక్టర్ చెరుకు సుధాకర్.తో.

## క్రిస్టఫర్ మంతనాలు

భువనగిరి సెప్టెంబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులను వారి సమస్యలపై తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు ఉధృతం చేసి ఆనాటి సమైక్య పాలకులను గడగడ లాడించినా పీడీ యాక్ట్ పెట్టిన అదరక బెదరక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన డాక్టర్ చెరుకు సుధాకర్తో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి. క్రిస్టఫర్. సోమవారం నకిరేకల్. లో డాక్టర్ చెరుకు.. సుధాకర్ తో మాట్లాడుతూ. ఈనెల 27న హరిహర కళాభవన్ సికింద్రాబాద్లో ఉద్యమకారుల ఆత్మీయ జన సన్మానం కార్యక్రమంకు రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య మల్ల వెంకటేశం గంధ మల్ల. మల్లమ్మ మంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# చిరస్థాయి ప్రజల గుండెల్లో నిలిచిన మహా నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 2 :



మెదక్ జిల్లా .తూప్రాన్ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిలో స్థాయిలో నిలిచిన మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని బడుగు బలహీనత వర్గాల ఆశ జ్యోతి రాష్ట్ర ప్రజల అన్నదాతలకు అండ సంక్షేమానికి అభివృద్ధికి చిరునామా ఆరు అయితే ప్రామాణికంగా సంతృప్తి స్థాయిలో పేదలందరికీ సంక్షేమ పలలు అందించిన మహనీయుడు ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా విద్యార్థులకు ఉన్నంత విద్య చదివించిన విద్య దాత ఆరోగ్య శ్రీ పథకంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణదాత వంట ఎండిన రైతులకు కల్పించడం ద్వారా వ్యవసాయానికి పండుగలు మార్చిన రైతు బంధువులు జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి రాష్ట్రానికి సస్యశ్యామలం చేసిన మహానేత అలాంటి మహా నేత 15 సంవత్సరాలు అయినా చిరస్థాయిలో ప్రజల గుండెల్లో నిలిచి అలాగే ఉన్నారని కొని ఆడారు పారదర్శకమైన పారిశ్రామిక విధానంతో పెట్టుబడులకు వరదతుల చేసి ఉపాధి అవకాశాలను పుష్కలంగా కల్పించిన వైఎస్ఆర్ మూడుపోర్టులు నిర్వహించే ఎగుమతులకు రాష్ట్రానికి కేంద్రంగా మార్చాడు ఐటి మతంలో 56% వృద్ధి సాధించారు ఆర్థిక మద్యం ముప్పును ఎలా ఆదిగమీంచాలో చాటిచెప్పి అభివృద్ధికి సరైన మీద న నిర్వచనం చెప్పారు సంక్షేమ అభివృద్ధి పథకంలో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని జ్ఞాపకం నిలిచిన మహానేత వైయస్సార్ అమలు చేసిన పథకాలను కేంద్రం అనేక రాష్ట్రాలకు చేపట్టే పరిపాలన జోడించి సమయానికి నాంది పలికిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, పాలకొల్లు అంటే ఎలా ఉండాలో చాటి చెప్పిన మహానేత పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 2014 మే 14న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన వేదికపై నుంచి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా పాలుపై తొలి సంతకం చేసిన రైతు రాజ్యానికి ప్రవేశాలకు పునాది వేశారు పంటలు పండగ విద్యుత్ చార్జీలు కట్టలేని రైతులపై టీడీపీ సర్కారు రాక్షసింగా బనాయించిన కేసులకు ఒక సంతకంతో ఎత్తివేయడం ద్వారా పాలకులు అంటే ఎలా ఉండాలో చాటి చెప్పారు 1100 కోట్ల వ్యవసాయ విధి బకాలను మాఫీ చేశారు దాదాపు 35 లక్షల పైగా పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించినారు 400 కోట్లతో మొదలైన వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ ఆ తర్వాతే ఏడాదికి 6000 కోట్ల చేసిన ఉచిత విద్యుత్ హామీలపై వెనక్కు తగ్గలేదు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తే విద్య విద్యుత్ తీగలపై బట్టలు ఆర్ఎస్కోవాల్సిందని ఎగతాళి చేసిన నేతలు కూడా అధికారం వలువ వచ్చాక పథకానికి కొనసాగించాల్సిన పరిస్థితి కల్పించారు.

# ఎస్సీ న్యాయవాదులపై వివక్ష సరైనది కాదు

నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన న్యాయవాదులు.
ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి:



ఎస్సీ న్యాయవాదులపై వివక్ష చూపడం సరైనది కాదని న్యాయవాదుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.దేవరకొండ లో నూతనంగా సీనియర్ సివిల్ కోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా బార్ ప్రెసిడెంట్, కార్యదర్శి ఎస్సీ న్యాయవాదులపై వివక్ష చూపిస్తూ, కనీసం వారిని వేదిక పైకి పిలవకపోవడం, మిగతా న్యాయవాదులగ అవకాశం కల్పించకపోవడం చూస్తుంటే కావాలనే ఎస్సీ న్యాయవాదులపై వివక్ష చూపిస్తున్నారని స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు,దీంతో వివరణ కోరగా ఇప్పటి వరకు ఎలాంటి సమాధానం రాకపోవడం, పైగా వారిపై నిందలు వెయ్యడం సరైనది కాదని అన్నారు.కోర్టును మేము తెచ్చుకున్నాం, మేము డబ్బులు ఖర్చుపెట్టుకున్నాం మా ఇష్టం వచ్చినట్లు మేము చేసుకుంటాం ఆగడడానికి మీరెవరు,వాళ్లకేం సంబంధం అని మాట్లాడడం ఎంతవరకు సమన్వయం అని అన్నారు.కోర్టు పరిధిలో కార్యక్రమం నిర్వహించుకుంటూ కనీసం న్యాయవాదులకే సమాచారం ఇవ్వకుండా, పైగా వారికీ ఏమి సంబంధం లేదు అనే భావనతో మాట్లాడడం సరైనది కాదని దీనిపై త్వరలో సంబంధిత అధికారులను కలిసి విన్నాపిస్తాం అని తెలిపారు.నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు వస్కులా శ్రీనివాస్,మాతంగి సురేష్, కొమ్ము రాజశేఖర్, ఎర్ర కృష్ణ జాంభవ్, కోరే శ్రీనివాస్, మద్దిమడుగు రామస్వామి, నూనె సురేష్, జున్నిద్దయ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ ప్రసాద్ గౌడ్ జన్మదిన వేడుకలు.

ముఖ్యఅతిథిగా హాజరై సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చిలములు మదన్ రెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 2:



మెదక్ జిల్లా.శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొడకంచి శ్రీనివాస్ గౌడ్, కుమారుడు కొడకంచి శివప్రసాద్ గౌడ్, జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి జరిగాయి. ఈ కార్యక్రమానికి కొడకంచి శివప్రసాద్ గౌడ్ జన్మదిన వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరై ఆశీర్వదించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కొడకంచి శ్రీనివాస్ గౌడ్, ఇంటిలో ఏర్పాటుచేసిన విందులో అందరూ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే సుదర్శన్ గౌడ్, ముఖ్య నాయకులు కే నర్సింలు గౌడ్ ,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్ ,ఊష గౌని శంకర్ ,కాముని నాగేష్, సాయి గౌడ్, అరవింద్ గౌడ్ ,సీనియర్ జర్నలిస్టులు కొడిపల్లి సంతోష్ కుమార్, ఇసుగారి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సారు జర మా ఊరిని పట్టించుకోండి

అస్తవ్యస్తంగా వెనిగండ్ల గ్రామ రోడ్లు ఇబ్బంది పడుతున్న వాహనదారులు
(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం// నిడమనూరు// మండలం// వెనిగండ్ల



గ్రామీణ ప్రాంత రహదారులు అస్తవ్యస్తంగా తయారై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు , అధికారుల నిర్లక్ష్యం కరణంగా ప్రజలు ఈ రోడ్ల పై ప్రమాణం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా మండలంలోని చెక్ పోస్ట్ నుండి బంకాపురం వేనిగండ్ల రాజన్న గూడెం వరకు ఉన్న బీటీ రోడ్లు బాగా దెబ్బ తిన్నాయి రొడ్డంతా గుంతలమయంగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర ఆసౌకర్యంగా మారింది. ఇనుప చక్రాలతో తీవ్ర నష్టం గ్రామాల్లో వ్యవసాయ పనులు కోసం ట్రాక్టర్లకు ఇనుప చక్రాలను వినియోగిస్తున్నారు.పొలంలో పనులు చేసిన అనంతరం ఇంటి వరకు ట్రాక్టర్లను చక్రాలతోనే రోడ్లు పై తిప్పుతున్నారు. ఇనుపచక్రాలు తిరిగిన చోట గీతాలు పడి బిటలుగా మారుతోంది.మరో వాహనం బీటల మీదుగా వేళ్లేసరికి బీటీ రోడ్లు కూడా దెబ్బతిని ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అంతే కాకుండా రోడ్లు నిర్మాణాలల్లో నాణ్యతా పాటించకపోవడం కూడా రోడ్డు త్వరగా దెబ్బతినడానికి కారణమవుతోంది.ప్రభుత్వం ఎంతో వ్యయం చేసి చేపడుతున్న పనులు నాణ్యత లేకుండా, నిబంధనలు పాటించకపోవడం వల్ల త్వరగా దెబ్బతింటున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.రోడ్డు సరిగ్గా లేక పోవడంతో ఆర్టీసి సైతం గ్రమాలకు బస్సులు నడపడం నిలిపివేసింది.ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకు పోయిన పటించుకోడం లేదు అన్ని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే పాలకులు. అధికారులు స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సూర్యాపేటలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో

ఘనంగా ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



జనసేన నాయకులు చిల్ప అజయ్ జన సేన ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని,జన సేన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, నాయకులు సోమవారం కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట లో, తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా జనసేన పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కు భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించి మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు సమీర్, మధు, సాంబశివ, వెంకీ, ఉమేష్, నాగరాజు, సంతోష్, సాంబ నిఖిల్, వినయ్, సతీష్, రాజు, శంకర్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు

# పురుగుల మందు తాగిన యువకుడు మృతి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 2 :



పురుగుల మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా శివంపేట మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన చింత శ్రీధర్ వయసు 21, ఏం పని చేయకుండా తిరుగుతూ ఉండగా ఏదైనా పని చేసుకోవాలంటూ కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో మనస్థాపానికి చెందిన చింత శ్రీధర్ శనివారం రోజున పురుగుల మందు తాగాడు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రోజున మృతి చెందాడు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# విద్యా వైద్యం అందించిన వైయస్సార్ : బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 2 :



నిరుపేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చిన నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ అన్నారు. నిరుపేదలకు వైద్యం అందించడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని తెచ్చారని, విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్ పథకం తీసుకొచ్చి ఆదుకున్నారన్నారు.

# భారీ వర్షాలతో ప్రజల ప్రభుత్వం గా ఉండాలి : ఆవుల రాజిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 2:



మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కావున రాజిరెడ్డి సూచించారు. నర్సాపూర్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలు నది వద్దకు వెళ్లవద్దని సూచించారు. విద్యుత్ స్తంభాల వద్ద జాగ్రత్తలు పాటించాలని పురాతన ఇండ్లలో నివాసం ఉండవద్దని సూచించారు.

# అత్యంత అవసరం ఉంటే తప్ప బయటకు రాకండి.

జిల్లా ప్రజలకు కామారెడ్డి కలెక్టర్ సూచన
ప్రజా గొంతుక. కామారెడ్డి ప్రతినిధి 02.సెప్టెంబర్ 2024.



అధిక వర్షాల ప్రభావం జిల్లాలో కొనసాగుతున్నందున జిల్లాలోని ప్రజలు అత్యవసరం అనుకుంటే తప్ప బయటకు రాకూడదని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. జిల్లాలో వరుసగా కురుస్తున్న వర్షాల ప్రభావం వలన అక్కడక్కడ రహదారులు దెబ్బతిన్నాయని ప్రజలు ఇబ్బంది పడతారని అన్నారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని, చెరువులు, కుంటలు తదితర అన్ని రకాలుగా నీటి వనరులు పూర్తిగా నిండి ఉన్నాయని ప్రజలు అత్యవసరం అనుకుంటే తప్ప బయటకు రావద్దని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి జిల్లాలోని లో లెవెల్ వంతెనలు, కాజ్వేలను పరిశీలించి వాటి పైనుంచి నీరు ప్రవహించే వాటి వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనదారులు ప్రయాణించకుండా పోలీస్ శాఖ వారు గడ్డి బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రధాన రహదారులతో పాటు గ్రామాల రహదారులలో కూడా నిఘా ఉంచాలని అన్నారు. మత్స్యకారులు, యువకులు చేపలు పట్టడానికి చెరువులు వాగులు, వంకలు వద్దకు వెళ్ళరాదని, చిన్నారులు ఈత కొట్టడానికి నీటి వనరుల వద్దకు వెల్లరాదని సూచించారు. రైతులు ప్రమాదకరమైన వాగులు, వంకలు దాటి పొలాల వైపు వెళ్ళరాదని, పశువుల కాపర్లు కూడా పశువులను తీసుకొని బయటకు వెళ్ళరాదని సూచించారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు వాటి పరిసరాల్లోకి వెళ్లరాదని, పాత భవనాల వద్దకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో ప్రజలకు సూచించారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి...

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



పెద్దపల్లి జోన్ కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూనారం గ్రామం చెరువు లో నిన్న జరిగిన మాత్స్య కారుడి గల్లంతు సంఘటన గురించి సీపీ చెరువు సందర్శించి అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఉసెన్మియా వాగు, గుంపుల వద్ద మానేరు వరద ఉదృతి ని డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించి, అత్యవసర పరిస్థితిలలో తీసుకోవాల్సిన ముందస్తు భద్రత చర్యలపై అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు చేయడం జరిగింది. అదేవిదంగా కాల్వ శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ కారో బార్ గల్లంతైన మీర్జాపూర్ గ్రామ పరిధి కొత్తపల్లి నక్కల వాగు వద్ద నిన్న జరిగిన ప్రమాద ప్రాంతం ను సీపీ సందర్శించి సంఘటన గల వివరాలు ప్రజలను, అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., అధికారులకు సూచించారు. గుంపుల మానేరు బ్రిడ్జ్ పై ప్రమాదకరంగా ఉన్న సైడ్ సేఫ్టీ వాల్ ను మరమ్మత్తు చేపించాలని అధికారులకు సూచించారు ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రజలు ఎవరుకూడా అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావద్దని, ప్రయాణాలు చేయకూడదని సీపీ సూచించారు.వర్షాలతో, వరద ప్రవహించే ప్రాంతాలలో, నదులు, కాలువలు, వంకలు, ప్రాజెక్ట్, జల పాతాల ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. వరదల వలన ఇబ్బంది ఏర్పడిన సమయంలో రక్షణ చర్యలు చేపట్టేందుకు వెంటనే స్పందించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడడం కోసం శిక్షణా పొందిన సిబ్బంది తో పాటు ఒక వాటర్ బోటు, వివిధ రక్షణ పరికరాల ద్వారా కూడిన డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు టీమ్ ఎల్లపుడు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు. పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడం, లో లెవెల్ బ్రిడ్జ్ లు మునిగి రహదారుల పై నుండి వరద ప్రవహించడం వలన రవాణా రాకపోకలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ముంపునకు గురైన ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దని,నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, రోడ్ల వద్ద రాకపోకలు నిలిపి వేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712656597, స్థానిక పోలీస్ వారికీ లేదా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారి సహాయం పొందాలని అన్నారు. భారీ వర్షాల, వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులను ఆదేశించారు. ప్రజలు, యువత అత్యవసరమైయితే తప్ప బయటకి రావద్దని ఉదృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న వరద నీటిని, జలపాతం లను, చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి చేతన ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ వెంకటట్, పోత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రసూతి సేవల పెరుగుదలకు గైనకాల జిస్టలకు ప్రత్యేక అభినందనలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:




జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పెరిగిన ప్రసూతి సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ గైనకాలజిస్టులను, సంబంధిత వైద్యాధికారులను ఇతర సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ సేవలపై సంబంధిత వైద్యాధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన సమీక్ష తర్వాత ఆగస్టు మాసంలో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మొత్తం 130 ప్రసవాలు అదనంగా జరిగాయని, దీనికి కృషి చేసిన గైనకాలజిస్టులకు, వైద్యాధికారులకు ఇతర సిబ్బందికి ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గైనకాలజిస్టు డ్యూటీ సమయంలో ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లకు తమ సంపూర్ణ సేవలు అందజేయాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న టిఫా స్కానింగ్ యంత్రాలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పెరిగిన ప్రసవాల సంఖ్య స్ఫూర్తి ఇలాగే కొనసాగాలని, అవుట్ పేషెంట్ రోగులకు, ఇన్ పేషెంట్లకు వైద్యులు మరింత మెరుగ్గా సేవలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏఎన్సి రిజిస్ట్రేషన్ లను మరింత మెరుగ్గా అమలు చేయాలని, ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు మరింత వినియోగించు కోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలోని 5 లేబర్ రూమ్ లలో ఏసీ సౌకర్యాన్ని రెండు రోజులలో ఏర్పాటు చేయబోతున్నామని దీనిని సంబంధిత ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆగస్టు నెల 30కు పైగా ఆప్త సర్జరీలు జరిగాయని తెలుసుకున్న కలెక్టర్ ఆ వైద్యులను సైతం అభినందిస్తూ ప్రజలకు అందించే వైద్య సేవలు స్ఫూర్తి ఇదే విధంగా కొనసాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యాధికారులు, గైనకాలజిస్టులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,
సెప్టెంబర్ 2 :

మెదక్ జిల్లా. శివంపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పిల్లుట్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ పెద్దపులి రవి, పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ రండి అందరూ ఈ దేశం కోసం, ధర్మం కోసం పాటుపడి భారతీయ జనతా పార్టీల సభ్యత్వం నమోదు చేసుకోండి, పార్టీకి అండగా ఉండండి అని మండల భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బిజెపి సభ్యత్వ నమోదు కొరకు 8800002024 నెంబర్కు మిస్డ్ కాల్ ఇవ్వండి.అని శివంపేట మండల బిజెపి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు తెలిపారు.

# శివాలయంలో ఘనంగా లక్ష బిల్వర్చన తో రుద్రాభిషేకం



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట లో సోమవారం రోజు శ్రావణమాసం ముగింపు పొలాల అమావాస్య సందర్భంగా స్థానిక (విశ్వేశ్వర స్వామి) బొమ్మల గుడిలో రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించడం జరిగింది. అర్చకులు వేదపండితులు ఆధ్వర్యంలో లక్ష బిల్వర్చన తో రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు పట్టణ ప్రముఖులు బచ్చు వీరలింగం, బచ్చు భాస్కర్ ,వొళ్ళల బాపుశెట్టి, అయిత చంద్రమోహన్, గందె రాజు, యాంశాని సురేందర్, యాంశాని సురేష్, వేణు అయ్యగారు తదితరులు పాల్గొన్నారు.

# పాంబండ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పాంబండ రామలింగేశ్వర స్వామిని శ్రావణమాసం ఆఖరి సోమవారం పురస్కరించుకొని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామి వారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి కృషి చేస్తానని అన్నారు.అనంతరం వేద పండితులు ఆయనను ఘనంగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ మంత్రివర్యులు శ్రీ చెరుకు ముత్యం రెడ్డి 5 వ వర్ధంతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 2 :



తోగుట మండలం తుక్కాపూర్ గ్రామం స్మృతి వనంలో స్వర్గీయ మాజీ మంత్రివర్యులు శ్రీ చెరుకు ముత్యం రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, గారు చేగుంట మాజీ మార్కెట్ కమిటీ ఏఎంసీ చైర్మన్ రజనక ప్రవీణ్ కుమార్, తొగుట మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, తొగుట మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య యాదవ్ ,పాతూరీ వెంకటస్వామి గౌడ్, చందాయిపేట మాజీ సర్పంచ్ బుడ్డా భాగ్యరాజ్, రాంపూర్ సర్పంచ్ కాశపోయిన భాస్కర్, రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పిటి సుధాకర్, నాయకులు పద్మా రెడ్డి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# సూర్యాపేట జిల్లాలో సమీక్షా సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి

తుపాను బాధితులకు నష్టపరిహారం ప్రకటించిన సీఎం





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: భారీ వర్షాలు, వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలిపారు.మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం,అనంతర పరిస్థితులపై సోమవారం ఆయన సూర్యాపేట జిల్లా, కోదాడ నియోజకవర్గం పరిధిలోని మోతె మండలం నామవరం వద్ద మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగంతో సమీక్షించారు.గత నెల 30, 31 ,ఈ నెల 1న అకాల వర్షాల కారణంగా సూర్యాపేట జిల్లాలో 30 సెంటీమీటర్ల పైగా వర్షం కురిసి పెద్ద ఎత్తున పంట, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగాయని, ఇది బాధాకరమని అన్నారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే పశువులు చనిపోతే యజమానికి 50 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించామని, మేకలు, గొర్రెలు చనిపోతే 5000 రూపాయలను ఆ యజమానులకు ఇవ్వాలని రాష్ట్రట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు 10000 చొప్పున ఇవ్వాలని నిర్ణయించామని, ఇండ్లు కూలిన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పూర్తి నష్ట పరిహారం ఇస్తామని, అలాగే అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు సైతం నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల లో తక్షణ సహాయక చర్యలకు గాను సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు 5 కోట్ల రూపాయలు ముందే మంజూరు చేసి సిద్ధంగా ఉంచడం జరిగిందని, జిల్లా కలెక్టర్ నిర్ణయం మేరకు ఆ నిధులను సహాయక చర్యలకు వినియోగించవచ్చని తెలిపారు. స్థానిక విపత్కర పరిస్థితులను బట్టి పాఠశాలలకు సెలవులు ప్రకటించే అధికారం జిల్లా కలెక్టర్లకే ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. అధికారులు సమర్పించిన నివేదికల ఆధారంగా సూర్యాపేట జిల్లాలో 21 చెరువులు తెగిపోయాయని, 15 గ్రామాలనుండి 420 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, 20,000 ఎకరాలలో పంట నీట మునిగిందని, 7 పశువులు చనిపోగా, 7 పక్కా ఇండ్లు, 33 కచ్చా ఇండ్లు కూలిపోయాయని, హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి సైతం వర్షాలకు దెబ్బతినగా దానిని పునరుద్ధరించే చర్యలు చేపడతామని, తుంగతుర్తిలో సైతం పశువులు చనిపోయాయని ,చెక్ డ్యాములు తెగిపోయాయని తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు.భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రజలను సంపూర్ణంగా ఆదుకొని వారికి విశ్వాసం కల్పించాలన్న ఉద్దేశంతో జిల్లాలలో సమీక్షకు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయడమే కాకుండా, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజల కు సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయిలో చీఫ్ సెక్రటరీ, డిజి పి ,ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు ఏ విధంగా సహాయం చేయాలో నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్ అంతరాయం కలిగినట్లయితే తక్షణమే పునరుద్దిస్తున్నామని ,అలాగే వరదల వల్ల, వర్షాల వల్ల దెబ్బతిన్న జిల్లాలలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పునరావాస కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆదుకుంటున్నామని తెలిపారు. భారీ వర్షాలు ,వరదలలో ప్రజలకు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందచేస్తున్న జిల్లా యంత్రంగాలు, మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆయన అభినందించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు వరదల దృష్ట్యా రాష్ట్రానికి ప్రత్యేకించి సూర్యాపేట హుజూర్నగర్ ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని సహకారం అందించాలని ప్రధానమంత్రిని, హోంశాఖ మంత్రిని ,అలాగే రాహుల్ గాంధీని సైతం కోరామని, వారు సంపూర్ణ సహకారం అందించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. విపత్కర పరిస్థితులలో రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు ప్రజలకు అండగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వరదల వల్ల నష్టపోయిన ప్రజల సహాయార్థం సీఎం సహాయ నిధికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు రావడం పట్ల ఆయన అభినందించారు. స్వచ్ఛంద సంస్థలు, ఇతరులు ఎవరైనా సీఎం సహాయనిధికి విరాళాలు అందిస్తే ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతిపక్షాలు సైతం రాజకీయాలకతీతంగా ప్రస్తుత తరుణంలో ప్రజలకు అండగా నిలబడి ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు తాను గడచిన మూడు రోజులుగా కమాండ్ కంట్రోల్ రూమ్ లోనే ఉండి ప్రజలను ఆదుకునేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.వరదలు, విపత్తులు సంభవించిన సమయంలో ఎన్డీఆర్ఎఫ్ కోసం కేంద్రం వైపు చూడాల్సి వస్తుందని, దీనిని అధిగమించేందుకుగాను, రాష్ట్రంలోనే స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సును ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ లో ఎనిమిది బృందాలు ఉంటాయని, ఒక్కో బృందంలో వందమంది చొప్పున స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి అలాంటి వ్యవస్థ ను ఏర్పాటు చేయనున్నామని, ఈ బృందాలను స్పెషల్ బెటాలియన్లు ఉన్నచోట ఉంచి ఎక్కడైనా విపత్తులు సంభవిస్తే అక్కడ ఆదుకునేందుకు వీటిని పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో తలెత్తిన వరదలు, భారీ వర్షాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు రాష్ట్రానికి రావాలని ప్రధానమంత్రిని కోరినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే భారీ వర్షాలు వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమికంగా 5000 కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు అంచనాకు రావడం జరిగిందని ,అందువల్ల వెంటనే 5000 కోట్ల రూపాయలు నష్టపరిహారం మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరడం జరిగిందని ,పూర్తిస్థాయి నివేదిక అందిన తర్వాత కేంద్ర ప్రభుత్వనికి నివేదిక పంపిస్తామని తెలిపారు.తక్షణమే కనీసం రెండువేల కోట్ల అయినా విడుదల చేయించే విధంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజీయ్ లు కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ,అంతేకాక అధికారులను సైతం పూర్తిస్థాయిలో అండగా ఉంటారని ముఖ్యమంత్రి తెలిపారు. భారీ వర్షాలు ,వరదల నుండి ప్రజలు కోలుకునేందుకు అధికారులు ఇంకా బాగా బాధ్యతగా పనిచేయాలని, ప్రజలలోనే ఉండాలని, ప్రజలను ఆదుకోవాలని ఆయన ఆదేశించారు.

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ప్రజాప్రతినిధులతో పాటు, యావత్తు యంత్రాంగం ప్రజలకు వరద సహాయక చర్యలను చేపట్టి రుజువు చేసిందని తెలిపారు. అధికారులు అద్భుతంగా పనిచేస్తూ ముందుకెళుతున్నారని చెప్పారు. సూర్యపేట జిల్లాలో వరదల వల్ల జరిగిన నష్టాన్ని ఆయన ముఖ్యమంత్రి కి వివరించారు. అంతేకాక చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, నీట మునిగిన పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని, గృహాలు కోల్పోయిన వారికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు ,వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతులతోపాటు, ఇండ్లు కోల్పోయిన వారు ,ఇతరులకు అండగా ఉంటామని, ప్రజలు ధైర్యంగా ఉండాలని కోరారు.అధికారుల నివేదిక ప్రకారం సూర్యాపేట జిల్లాలో 11 రోడ్లు తెగిపోయాయని వాటన్నిటికి మరమ్మతులు చేపట్టేందుకు అంచనాలు రూపొందించాలని ఆదేశించడం జరిగిందని, ప్రాథమిక నివేదిక ప్రకారం ఆర్ అండ్ బి రహదారుల మరమ్మతుకు 23 కోట్ల రూపాయలు అవసరమవుతాయని, వర్షాలు తగ్గిన వెంటనే రహదారుల రిపేర్లను చేపడతామని చెప్పారు. తమ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేయడం జరిగిందని, వరదలు వలన పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇస్తామని తెలిపారు. ఆర్ అండ్ బి రహదారులతో పాటు ,పంచాయతీ రోడ్లను పునరుద్ధరిస్తామని ,అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పేదలకు, రైతులకు అండగా నిలబడాలని ,ఇందుకు ఎవరు సెలవు పై వెళ్లకుండా 24 గంటలు పని చేయాలని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాలలో గడచిన మూడు రోజుల కురిసిన భారీ వర్షాల వర్షపాతం వివరాలను, నష్టాన్ని తెలియజేశారు. ప్రాణ నష్టం తగ్గించేందుకుగాను, ప్రతి గ్రామంలో ముందే బృందాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని, అందువల్ల ఎక్కువగా ప్రాణ నష్టం జరగలేదని, ఇంకా 5 పునరావాస క్యాంపులను నిర్వహిస్తున్నామని, రహదారులు తెగిపోయి రవాణాకు ఇబ్బంది ఏర్పడిన చోట, విద్యుత్తు, తాగునీరు వంటి ఇబ్బందులు కలిగిన చోట పునరుద్ధరణ చర్యలను చేపట్టడం జరిగిందని ,ఆయా శాఖల వారిగా పూర్తి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామని వెల్లడించారు .కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి మాట్లాడుతూ జిల్లాలో కురిసిన వర్షాల వల్ల కోదాడ, ఇతర ప్రాంతాలలో చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి దుకాణాలు, ఇండ్లు మునిగిపోయాయని, వర్షాల కారణంగా పడిపోయిన ఇండ్లు కోల్పోయిన వారికి సహకారం అందించాలని, అదేవిధంగా చిన్న చిన్న వ్యాపారులకు వ్యాపారం చేసుకునేందుకు సహాయం అందించాలని, వారికి ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని, కోదాడ మున్సిపాలిటీలో ఎలాంటి నిధులు లేనందున దెబ్బతిన్న రోడ్లు ఇతర మరమ్మతులు చేపట్టేందుకు మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 672చెరువులు గాను 6 చెరువులు తెగిపోయాయని, తెగిపోయిన చెరువులకు మరమ్మతులు చేపట్టాలని, అదేవిధంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు.

ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ తదితరులు ఉన్నారు.

## నీటి వనరుల పటిష్టతను నిరంతరం పర్యవేక్షించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
వరద నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :







జిల్లాలోని వరదల నేపథ్యంలో చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులలో నీటి నిర్వహణ నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వరదలు, నీటి వనరుల నిర్వహణ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, చిన్న నీటిపారుదల రంగం పరిధిలో ఉన్న చెరువులు, కుంటలలో ప్రస్తుత నీటి నిల్వలు, వస్తున్న వరద ను అంచనా వేయాలని, చెరువు కట్టల పటిష్టతను పరీక్షించి అధికారులు నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, మత్తడి దూకే చెరువులు, కుంటల కారణంగా ఎక్కడైనా లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురై అవకాశం ఉంటే వెంటనే సదరు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువ గోదావరి నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుందని, ఎల్లంపల్లి ప్రాజెక్టులు నీటిని విలువలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ వరద నీటికి దిగువకు విడుదల చేయాలని, వరద నీరు విడుదల చేస్తున్న సమయంలో కింద మత్స్యకారులు, గొర్రె కాపరులు మొదలగువారు ఉండకుండా చూడాలని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన పరిస్థితులలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, పునరవాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సమగ్ర కులగణను వెంటనే చేపట్టాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ లు కల్పించాలి
బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహా
బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర కులగణను వెంటనే చేపట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు అధ్యక్షులు చలమల్ల నర్సింహ అన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చలమల్ల నరసింహ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సోమవారం కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు . అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ కుల గణన చేసి, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో42% రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తానని,ఆరు నెలల్లో కులగన పూర్తి చేస్తామని,హామీ ఇచ్చి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా కులగలను పట్టించుకోకుండా రేపు మాపు అని ప్రకటనలు చేస్తూ కాలం వెళ్ళబుచుతూ బీసీల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి, బీసీలను మభ్యపెట్టి మోసం చేయడం జరుగుతుంది. అంతేకాకుండా సర్పంచ్ ఎన్నికలకు షెడ్యూలు ఇచ్చి అధికారులను ఎన్నికల ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించడం జరిగింది. బీసీలకు ఇచ్చిన హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి నిలబెట్టుకొవాలని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ గర్జన సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించడం జరిగింది.బీసీ కులగన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, డిమాండ్ చేస్తున్నాను. కాంగ్రెస్ అగ్రనేత అయిన రాహుల్ గాంధీతో ప్రకటించి, ఓడ దాటి దాకా ఓడ మల్లయ్య ఓడ దాటిన తర్వాత బోడ మల్లయ్య అన్న చందంగా రేవంత్ రెడ్డి వ్యవరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నాం. బీసీల ఓట్లను వేయించుకొని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇలానే చేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులాలన్నీ ఏకమై కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జనవరిలో రాహుల్ గాంధీ ని కలిసి విన్నవించడం కూడా జరిగింది. మాన్న జరిగిన బడ్జెట్ సమావేశాల్లో %+ూ చీశీ%26 ను తీసుకొచ్చి 150 కోట్లు డబ్బులు కూడా కులగణనకు కేటాయించడం జరిగింది. అయినా కులగనన గురించి ఏదో సాకులు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని అలానే చేస్తే బీసీ సంఘాలన్నీ ఐక్యతతో పెద్ద ఎత్తున ఉద్యమం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి కులగనలను సాధించుకుంటామని, ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు. జనాభాలో 60% ఉన్న బీసీరా ఏకంకండి స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకు జరుగుతున్న నష్టాన్ని అన్యాయాన్ని ఎదిరించి పోరాటానికి కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తన్నీరు రాంప్రభు,జిల్లా గౌరవ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్,కార్యదర్శి గొట్టిపర్తి శ్రీకాంత్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, జెంపాల వెంకటేశ్వర్లు,పంతంగి సాలయ్య,దాసరి వెంకన్న యాదవ్, అనంతుల పృధ్వి, కోడి లింగయ్య,మామిడిశెట్టి అంజయ్య,అనంతుల వెంకన్నగౌడ్,రేగట్టే సైదులు,యలగందుల సుదర్శన్, బ్రహ్మం, బంటు నాగేందర్ ముదిరాజ్, పోట్టబత్తుల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
మంథనిలో పర్యటించిన జిల్లా కలెక్టర్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని . అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు .సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలోని గౌతమేశ్వర ఆలయ పరిసరాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారుతుందని, సాయంత్రం నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కూడా నీరు విడుదలయ్యే అవకాశం ఉన్నందున, మంథని పరిసర ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీరామ్ సాగర్ నుంచి వచ్చిన వరదను వచ్చినట్లు కిందికి విడుదల చేస నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు, ముంపు జరిగే అవకాశం లేదని, అయినప్పటికీ ఆకస్మికంగా భారీ వరదలు ఒకేసారి వచ్చే నేపథ్యంలో ఎటువంటి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.బొక్కల వాగు ఉధృతంగా ప్రవహిస్తోందని , జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు వరద వచ్చే నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ పోలీస్ మున్సిపల్ , నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, మున్సిపాలిటీలలో పారిశుధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్ , మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగరం సిఎస్ఐ పాఠశాలను నిర్వహణలోకి తీసుకురావాలి

జిల్లా కలెక్టర్ ఆదేశం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల కేంద్రమైన లక్ష్మీనగరం సిఎస్ఐ పాఠశాలను మంగళవారం నుంచి నిర్వహణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గత కొంతకాలంగా మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామంలో సి ఎస్ ఐ పాఠశాల ఉపాధ్యాయులు లేక మూసివేయడంతో విద్యార్థులు ప్రాథమిక విద్య అభ్యసించడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి పాఠశాల సమస్యను వివరించి వినతి పత్రం సమర్పించారు. ఈ వినతిపత్రంపై వెంటనే స్పందించిన కలెక్టర్.. జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులను పాఠశాల ప్రారంభించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నుండి పాఠశాలను పునః ప్రారంభించి డిప్యూటేషన్ ఏర్పాటుచేసి ఉపాధ్యాయుడిని నియమించాలని మండల విద్యాధికారి సున్నం సమ్మయ్యను డిఇఓ ఆదేశించారు. ఏది ఏమైనా పాఠశాల నిర్వహణను ప్రభుత్వం నిర్వహించేలా చర్యలు చేపట్టనుండడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదేవిధంగా గ్రామంలోని ప్రతి సమస్యను యువత కలిసికట్టుగా పరిష్కరించుకోవాలని పలువురు గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తేగడ లో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామం లో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ఆర్ అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ గొప్పతనాన్ని ఒకసారి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇందల బుచ్చిబాబు గారు మాట్లాడుతూ వైయస్సార్ పరిపాలన సువర్ణ యుగముగా ప్రజలందరికీ మన్ననలు పొందినదని, ఆరోగ్యశ్రీ 108, రెండు రూపాయలకు కిలో బియ్యం, జల యజ్ఞం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత కరెంటు, అనేక పథకాలు వైయస్సార్ ద్వారానే ప్రజలకు అందాయని, వైయస్సార్ పరిపాలనలో కుల,మత వర్గ విభేదాలు లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందాయని, వైయస్ఆర్ లాంటి వ్యక్తి అకస్మాత్తుగా మరణించడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సంక్షేమం కుంటి పడ్డాయని, మరలా 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ న్యాయం జరిగేలా పరిపాలన సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో తేగడ యూత్ కాంగ్రెస్ నాయకులు కోడి రెక్కల వెంకట్, మామిడి భూషణం, సంజీవరావు, సతీషు, పృధ్విరాజ్, కొంగ సుందర్రావు, కారంపూడి బాబ్జి, దైవ కుమార్, ఏసురత్నం, వెంకటరత్నం, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రూంజా రాజా తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా కు వరదల దృష్ట్యా ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేయాలి:: సిపిఎం నాయకులు గుండెబోయిన రవి గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు సెప్టెంబర్ 2 : ములుగు జిల్లా, అంకన్నగూడెం గ్రామం వద్ద ప్రవహిస్తున్న బొగ్గుల వాగును, ములుగు జిల్లా సిపిఎం నాయకులు సందర్శించి, వారు మాట్లాడుతూ, ములుగు జిల్లాకు వరదల దృష్ట ప్రత్యేక హెలికాప్టర్ ను ఏర్పాటు చేయాలని, వరద ప్రాంతాల్లో పంటలు మొత్తం మునిగి పోయాయని తక్షణమే వ్యవసాయశాఖ అధికారులు సర్వే చేసి, ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. వరద ప్రాంతాల్లో ముంపుకు గురిఅయిన గ్రామాలకు మూడు నెలలరేషన్ బియ్యం నిత్య అవసరవస్తువులు అందించాలని కోరారు.. తద్వాయి మండలం, నార్లపూర్ గ్రామానికి చెందిన పశువుల కాపరి.మహేష్ పిడుగు పడి మృతి చెందడం జరిగిందని, అలాగే కాల్వపల్లి గ్రామానికి చెందిన జెరిపోతుల మల్లికార్జున్ పశువుల కాపరి తోల ఒర్రె దాటుతూ వరదల్లో కొట్టుకొని పోయి మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబాలకు తక్షణమే 50 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలని రవి గౌడ్ కోరారు. ముంపు ప్రాంతాలలో అందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ అన్నారు. ముంపు ప్రాంతాల్లో లోలెవల్ బ్రిడ్జిల స్థానం లో ఐలెవల్ బ్రిడ్జిల (వంతెన లు )మంజూరు చేయాలనీ రవిగౌడ్ కోరారు.ఈ కార్యక్రమం లో తిరుపతి శ్రీనివాస్ ,అప్పాజీ సన్నీ,తిరుపతి, సమ్మికేసు,గాజే రఘు,టి రాజు, జాజ నరేష్, గైకాడి సాయి, గైకాడి చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షులుగా పోగుల విజయ్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా పోగుల విజయ్ కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి స్థానిక నందన గార్డెన్లో జరిగిన పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలలో రెడ్డి భాస్కర్ ప్యానల్ పై పోగుల విజయ్ కుమార్ ప్యానల్ 42 ఓట్లతో తేడాతో విజయం సాధించారు. జిల్లా అధ్యక్షులుగా పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారిగా అల్లం సతీష్ లు ఎన్నికైనట్లు ఎన్నిక అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ,, ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా తమ ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు,తెలంగాణ రాష్ట్ర ఫోటో,వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అప్పాసు రాము, లగిశెట్టి చంద్రమౌళి, పల్లెర్ల ఉదయ్,కుర్మ రమేష్ బాబు, తాతరాజు, శ్రీనివాస్ ,రెడ్డి భాస్కర్,వనపర్తి శ్రీనివాస్. ఇరుకుల్ల వీరేశం లతో పాటు పెద్ద సంఖ్యలో జిల్లాలో ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.



# మహానేతకు ఘన నివాళులు.....

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ గొప్పతనాన్ని ఒకసారి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో




మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పరిపాలన సువర్ణ యుగముగా ప్రజలందరికీ మన్ననలు పొందారు అని, ఆరోగ్యశ్రీ 108, రెండు రూపాయలకు కిలో బియ్యం, జల యజ్ఞం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత కరెంటు, అనేక పథకాలు వైయస్సార్ ద్వారానే ప్రజలకు అందాయని, వైయస్సార్ పరిపాలనలో కుల,మత వర్గ విభేదాలు లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందాయని, వైయస్ఆర్ లాంటి వ్యక్తి అకస్మాత్తుగా మరణించడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సంక్షేమం కుంటి పడ్డాయని, మరలా 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ న్యాయం జరిగేలా పరిపాలన సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకట్ చారి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి , అల్వాల ఎల్లయ్య, ఎండి మసూద్ ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్, సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, దాచేపల్లి నర్సింగరావు, వేముల వెంకట్ గౌడ్, ఆముదాలమల్లారెడ్డి గుర్రపు బాలరాజు, జ్యోతిభాస్కర్, గంగం బుచ్చిరెడ్డి ,దాచేపల్లి రాజయ్య, రాజేష్ ఖన్నా, ఎద్దు హరీష్, ఎద్దు నాగయ్య ,బాబు, గణపురం నాగేష్ అక్కిరెడ్డి శ్రీధర్, కొప్పుల శ్రీధర్ ఆంజనేయులు ,స్వామి,వద్ది ఎల్లయ్య, జిల్లా నరసింహారావు, నల్ల మహేందర్, గంగరబోయిన మహేందర్, పెనువెల్లి వెంకటేష్, భద్రయ్య ,శ్రీపతి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ వర్ధంతి సందర్భంగా

# ఫౌండేషన్ ఏర్పాటు

## వైయస్ జగన్ అభిమాని బొడ్డు ప్రవీణ్



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట వైయస్ 15వ వర్ధంతి సందర్భంగా, వైయస్ వీర అభిమాని బొడ్డు ప్రవీణ్, ఘనంగా నివాళులర్పించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ,మహానేత రాజశేఖర్ రెడ్డి తెలంగాణ ఆంధ్ర ఉమ్మిడి సీఎంగా ఉన్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పేదోడికి అన్నం పెట్టే విధంగా రైతులు తలెత్తుకునే విధంగా పేదోడి బిడ్డకు వరంగా చదువుకు అయ్యే ఖర్చును భరించి అదేవిధంగా, ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి, ప్రతి ఒక్కరికి వైద్యం అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిది అని, జల యజ్ఞం అనే పేరుతో లక్షలాది రైతు కుటుంబాలకు నిరంధించిన గొప్ప మహానేత వైఎస్ఆర్ అని అలాంటి మహానుభావుడి 15వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ పేరు మీద వైయస్సార్ ట్రస్టు వైయస్సార్ పౌండేషన్ స్థాపించబడింది అని కొంతమంది పేదవాళ్ళు కోసమే ఏర్పాటు చేయనైనదని , వైఎస్ఆర్ ఫౌండేషన్ తరపున పేదవారికి సహాయం చేయడానికి వైఎస్ఆర్ ఫౌండేషన్ రాబోయే రోజుల్లో ముందు ఉంటదని అన్నారు, మరికొద్దిరోజుల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ కలిసి ఈ 15 సంవత్సరాల్లో మహానేత మరణం తర్వాతచేసిన సేవ కార్యక్రమాల గురించి తెలియజేస్తూ ఈ వైఎస్ఆర్ ఫౌండేషన్ గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెప్పుతూ ఈ ఫౌండేషన్ తెలంగాణలో సేవలు అందిస్తామని. రాబోయే రోజుల్లో వైయస్సార్ బిడ్డ జగన్మోహన్ రెడ్డిని ఆంధ్ర రాష్ట్రంలో మరోసారి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా మా వైయస్సార్ ఫౌండేషన్ తరపున సేవలందిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.